నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 14, సెప్టెంబర్ 2023 16 పేజీలు



## విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలి

**వ్యవసాయ పొలంలో విద్యుదాఘాతంతో భార్యాభర్తలు మృతి**

వలిగొండ, ప్రభాతవార్త : వ్యవసాయ పొలంలో గడ్డికోసే మిషన్‌తో గడ్డి కోస్తుండగా విద్యుదాఘాతానికి గురై భార్యాభర్తలు ఇద్దరు మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం మండలంలోని నాగారం గ్రామంలో చోటుచేసుకుంది.




2లో...

# నాయకుల వినాయక జపం

- ఎన్నికల వేళ భారీ విరాళాలు
- ఉచితంగా వినాయక విగ్రహాలు
- పోటాపోటీగా విగ్రహాల ఏర్పాటుకు సన్నాహాలు
- యువకులను ఆకట్టుకునే దిశగా నాయకులు
- వినాయక విగ్రహాల ఏర్పాటుకు చర్యలు
- పెరిగిన విగ్రహాల ధరలు

ప్రభాతవార్త, సూర్యాపేట : ఎన్నికల సమయం కావడంతో వినాయక విగ్రహాలకు భారీ డిమాండ్ పెరిగింది. పలు పార్టీల నాయకులు ఓట్ల కోసం వినాయక విగ్రహాలను విరాళంగా అందజేస్తుండగా మరికొందరు ఉత్సవాల నిర్వహణకు ఆర్థిక సహాయాలు అందజేస్తున్నారు. గత మూడు, నాలుగేళ్లుగా అంతంతమాత్రంగానే జరిగిన వినాయక చవితి వేడుకలు ఈ ఏడాది పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో యువకులు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. ఎంతో మంది నాయకులు ముందుకు వచ్చి ఉచితంగా విగ్రహాలు ఇవ్వడమే కాకుండా ఆర్థిక సహాయం కూడా అందజేస్తున్నారు.

వివరాలు 2లో..



## కేంద్రం ప్రజాస్వామ్యాన్ని చంపేలా కుట్రలు

- షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలి
- బిజెపి, కాంగ్రెస్ పార్టీలవి పగటి కలలే
- జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని భారీ ఎత్తున జరుపుతాం.
- శాసనమండలి చైర్మన్ గుత్తా



5లో...

## సోనియాగాంధీ సభతోనే కెసిఆర్ ప్రభుత్వం పతనం

- మంత్రి కెటిఆర్ ఓ బచ్చగాడు
- జగదీష్‌రెడ్డి పవర్‌లేని మంత్రి
- విలేకరుల సమావేశంలో భువనగిరి ఎంపి కోమటిరెడ్డి



5లో...

# స్పష్టత లేక సందిగ్ధంలో అధికారులు






వివరాలు 2లో..

- అటు పెరిగిన జీతం అందక .. ఇటు పాత జీతాలు రాక ..
- గందరగోళం మధ్య నలిగిపోతున్న వీఆర్వోలు
- ఉమ్మడి జిల్లాలో 2322 పోస్టులు సర్దుబాటు

గుండాల, ప్రభాతవార్త : దశాబ్దాల తరబడి నుండి పోరాటాలు చేసి ఇటీవల ప్రమోషన్‌లు పొంది నెల రోజులు గడిచిపోతున్నా నేటికి వేతనాలు అందక వీఆర్ఏలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రమోషన్ వచ్చిందన్న ఆనందమే తప్ప వేతనాలు చెల్లింపులో స్పష్టత లేకపోవడంతో సంబంధిత డ్రాయింగ్ అధికారులు బిల్లు చేయడానికి సాహసం చేయడం లేదు. ఫలితంగా వీఆర్ఏలు వేతనాలు అందక అర్థాకలితో అలమటిస్తున్నారు. ప్రమోషన్ పొందక ముందు విధులు నిర్వహించిన వీఆర్ఏలకు కనీసం పాత వేతనాలు సైతం బిల్లులు చేయడానికి తహసల్దార్‌లు మొగ్గు చూపడం లేదని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

9లో...

# నాయకుల వినాయక జపం

మొదటి పేజీ తరువాయి

ఒకరిని చూసి మరొకరు ఉచితంగా వినాయక విగ్రహాలను ఇవ్వడం, ఆర్థిక సహాయం చేయాల్సి న పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల సమయ ంలో ఎవరిని కాదంటే పరిస్థితులు ఎలా ఉంటాయోనని నాయకులు అందుకు అనుగుణంగా నడుచుకుంటున్నారు. ఓట్ల కోసం యువకులను తమ వైపు తిప్పుకునేందుకు ఆయా పార్టీల నాయకులు పడుతున్న పాట్లు అంతా ఇంతా కాదు. ఇప ్పటికే పలు చోట్ల నాయకులు వినాయక విగ్రహాలను ఆర్డర్‌పై తెప్పించి పంపిణీకి సిద్దంగా ఉంచినట్లు సమాచారం. ఈ నెల 18న వినాయక చవితి పర్వదినం కావడంతో 16, 17 తేదీల్లో పంపిణీ చేయనున్నట్లు సమాచారం. ఎవరైతే విగ్రహాలు ఉచితంగా ఇచ్చారో అదే విధంగా ఆర్థిక సహాయం చేశారో వారిని యువకులు వేడుకల కు సైతం ఆహ్వానించనున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ఆశావహుల సహకారంతో ఈ సారి పోటాపోటీగా విగ్రహాల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. కొ ందరు నాయకులు, దాతలు ఉత్స వాల్లో భాగంగా అన్నదానం నిర్వహించేందుకు అయ్యే ఖర్చును భరించేందుకు సిద్దపడుతున్నారు. ఇందుకు సహకరించే వారిని ఆహ్వానించి అన్నదానం వారితోనే ప్రారంభించేలా యువకులు ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులు వినాయక నవరాత్రులను వేదికలుగా చేసుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో భారీ సంఖ్యలో విగ్రహాలను ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసి ఉత్స వాలు నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా పలు నియోజకవర్గాల్లో ఫౌండేషన్‌ల పేరున వినాయక విగ్రహాలను అందజేసేందుకు సిద్దమైనట్లు సమాచారం. సదరు ఫౌండేషన్ సభ్యులు, నిర్వాహకులు గత కొంత కాలంగా గ్రామాల్లో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో తిరుగుతూ మమేకమవుతున్నారు. వినాయక విగ్రహాలతో వారు మరింత దగ్గర కానున్నారు. ఈ సారి వినాయక విగ్రహాల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. విగ్రహాలకు డిమాండ్ పెరగడంతో ధరలు కూడా పెంచారు. గత సంవత్స రం రూ. 4-5 వేలు ధర పలికిన విగ్రహాలు ఈ ఏడాది రూ. 10 వేల వరకు చేరిందని పలువురు పేర్కొంటున్నారు. అయినప్పటికీ వెనకడుగు వేయడం లేదు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను కాకుండా మట్టి విగ్రహాలను పూజించాలని అధికారులు అంటున్నారు. కాలుష్య నివారణలో భాగంగా మట్టి విగ్రహాలను ఉపయోగించాలని అధికారులు సూచిస్తున్నప్పటికీ పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదు. ఇళ్లలో మాత్రం వినాయక పూజ నిర ్వహించే వారు మాత్రం మట్టి విగ్రహాలను వాడుతున్నారు. గ్రామాలు, పట్టణాలు, నగరాల ప్రధాన కూడళ్లలో మాత్ర ం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన భారీ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో అధికారులు కూడా ఏమీ చేయలేకపోతున్నారు. వారి సూచనలు, ఆదేశాలకే పరిమితమవుతున్నాయి. ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రులను జరుపుకోవాలని పలు శాఖల అధికారులు కోరుతున్నారు. ఈ మేరకు ఎక్కడెక్కడ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారనే విషయమై ఆరా తీస్తున్నారు. వినాయక నవరాత్రులు పూర్తి అయ్యేంత వరకు పోలీస్ శాఖ అధికారులు మాత్రం అప్రమత్తంగా ఉండి ప్రశాంత వాతావరణంలో ఉత్స వాలు జరిగేలా చర్యలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనున్నారు. విగ్రహాలను ఏర్పాటు చేసే వారు ముందుగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసి స్థానిక పోలీసుల అనుమతి తీసుకోవాలని పోలీస్ అధికారులు అంటున్నారు. నియమ నిబంధనలను పాటించి ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్స వాలను జరుపుకోవాలని వారు కోరుతున్నారు.

# స్పష్టత లేక సందిగ్ధంలో అధికారులు

మొదటి పేజీ తరువాయి

వీఆర్‌ఏల సర్దుబాటు వ్యవహారం ఇటీవల ఒక్కొక్క అడుగు ముందుకు పడింది. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 85 ద్వారా ఉమ్మడి జిల్లాకు 2322 పోస్టులను సర్దుబాటు చేస్తున్నట్లు ప్రభుత్వం స్పెషల్ సెక్రటరి కే.రామకృష్ణారావు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అందులో రెవెన్యూ శ్యాఖలో 680, పురపాలక శాఖలో 159, ఇరిగేషన్ శాఖలో 1051,మిషన్ భగీరథలో 432 పోస్టులను సర్దుబాటు చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో రెవెన్యూ శాఖలో 70 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 80 రికార్డు అసిస్టెంట్ పోస్టులుగా, 41 పోస్టులు ఆఫీస్ సబార్డినేట్‌గా, ఇరిగేషన్ శాఖలో లష్కర్ హెల్పర్‌లుగా 205 పోస్టులు, మిషన్ భగీరథ శాఖలో 102, పురపాలక శాఖలో 46 పోస్టులు వార్డు ఇంచార్జ్‌లుగా సర్దుబాటు చేశారు. అదే నల్లగొండ జిల్లాలో రెవెన్యూ శాఖలో 124 జూనియర్ అసిస్టెంట్ పోస్టులుగా, 88 రికార్డు అసిస్టెంట్ పోస్టులుగా, 23 ఆఫీస్ సబార్డినేట్‌గా పురపాలక శాఖలో వార్డు ఇంచార్జ్‌లుగా 62 పోస్టులుగా, ఇరిగేషన్ శాఖలో 512 మందిని లష్కర్, హెల్పర్‌లుగా, మిషన్ భగీరథ శాఖలో 192 పోస్టులను సర్దుబాటు చేశారు. అదే సూర్యాపేట జిల్లాలో రెవెన్యూ శ్యాఖలో జూనియర్ అసిస్టెంట్లుగా 91 పోస్టులు, రికార్డు అసిస్టెంట్‌గా 108 పోస్టులు, ఆఫీసు సబార్డినేట్ పోస్టులుగా 55 పోస్టులను, పురపాలక శ్యాఖలో 62 పోస్టులను ,వార్డు ఇంచార్జిలుగా, ఇరిగేషన్ శాఖలో 334 మందిని లష్కర్, హెల్పర్‌లుగా, మిషన్ భగీరథలో 138 పోస్టులను సర్దుబాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాకు సర్దుబాటు చేసిన వీఆర్‌ఏలను ఆయా శాఖల్లో సర్దుబాటు చేస్తూ వారిని నియామక ఉత్తర్వులు అందజేశారు. వాస్తవంగా రెవెన్యూ శాఖలో ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 16,750 మంది వీఆర్‌ఏలుగా విధులు నిర్వహిస్తుండగా ఇందులో 61 సంవత్స రాలలోపు వయస్సు కలిగిన 14,954 మంది వీఆర్‌ఏలను ఇటీవల వివిధ శాఖలో సర్దుబాటు చేస్తూ ప్రమోషన్‌లు కల్పించారు. కాగా 65 ఏళ్ళు పైబడిన మరో 3797 మంది వీఆర్‌ఏల స్థానంలో వారి వారసత్వం కలిగిన కుటుంబసభ్యుల నుండి విధుల్లోకి తీసుకునే ప్రక్రియకు కసరత్తును ప్రభుత్వం ప్రారంభించింది. కనీసం 65 ఏళ్ళ పైబడిన వీఆర్‌ఏలకు సైతం సెప్టెంబర్ నెల 13వ తారీఖు గడిచిపోతున్న వేతనాలు పొందలేకపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇటీవల ప్రమోషన్‌లు పొందిన వీఆర్‌ఏలకు వేతనాలు చెల్లించేలా స్పష్టమైన మార్గదర్శకాలను ఏ మేరకు జారీ చేస్తారో వేచి చూడాల్సి ందే.

# అట్టడుగు వర్గాల ప్రజలకు వైద్యసేవలు అందించడమే ఆయుష్మాన్ భవ లక్ష్యం



## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి

**భువనగిరి, ప్రభాతవార్త :** ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో వర్చువల్ పద్దతిలో భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్మ చేతులమీదుగా బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నివసించే అట్టడుగు వర్గాల ప్రజలకు ఆరోగ్య సేవలను ఒక వేదిక ద్వారా అందించడం. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి మాట్లాడుతూ .. గ్రామీణ స్థాయిలో నివసించే ప్రజలందరూ సేవలు ఉపయోగించుకోవాలని, ప్రభుత్వం అనేక పథకాలను ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుటకు ప్రవేశపెట్టిందని తెలిపారు. జిల్లా వైద్యాధికారి డా.కే.మల్లికార్జునరావు మాట్లాడుతూ .. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ఆయుష్మాన్ భవ కార్యక్రమం కొనసాగుతుందని, ఇందులో భాగంగా ఆయుష్మాన్ కార్డు అందజేయడం, ఆయుష్మాన్ మేళాలు నిర్వహించడం, ఆయుష్మాన్ సభలు నిర్వహించడం జరుగుతుందని, ముఖ్యంగా అభయ ఐడీలు ఇవ్వడం, ఇమ్యునైజేషన్, టీబీ వ్యాధులను గుర్తించడం, చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. నిక్షయ మిత్ర కార్యక్రమంలో ఎన్‌జీవోలు ప్రైవేటు ఆర్గనైజేషన్‌లు, గ్రామస్థాయి సంస్థలను ఉపయోగించుకోవాలని అన్నారు. టీబీ పేషెంట్లకు పోషణ, చికిత్స లో సహకారం అందించిన ఆరోగ్య కార్యకర్తలకు అవార్డులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అందరూ అవయవదానం చేయాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ యద్ల రాజేందర్‌రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.చిన్నానాయక్, డీఎల్బీ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ డా.పాపారావు, ప్రోగ్రాం అధికారి డా.సుమన్‌కళ్యాణ్, ఎన్‌సీడీపీవో డా.పీ.వినోద్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోషం కృష్ణారెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**పెద్దవూర, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

మండలంలోని పెద్దగూడెం గ్రామంలో పోషం కృష్ణారెడ్డి పార్థివదేహానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. వారితో పాటు తిరుమలగిరి మండల వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ కూన్‌రెడ్డి మల్లారెడ్డి, పమ్మి జనార్ధన్‌రెడ్డి, ఉపసర్పంచ్ ప్రదీప్‌రెడ్డి, తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రాంరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు శరత్‌రెడ్డి, వంగాల భాస్కర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, మదుసూదన్‌రెడ్డి, అబ్దుల్‌కరీం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలి





మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. బండ అంజయ్య (52), బంగ జంగమ్మ (45) భార్యభర్తలు గ్రామంలోని వక్‌బోర్డుకు చెందిన 12 ఎకరాల భూమిని కౌలుకు వరి సాగు చేస్తున్నారు. వరా పొంటి గట్టి కోయడానికి నూతనంగా వచ్చిన గడ్డి కోసే యంత్రంతో గడ్డి కోస్తుండగా విద్యుత్‌ఘాతానికి గురై అక్కడిక్కడే ఇద్దరు మృతిచెందారు. పొలంలో నుండి వెళ్ళిన మెయిన్‌లైన్ వైర్ తెగి పొలంలో పడిపోగా అది గమనించని భార్యభర్తలు ప్రమాదానికి గురయ్యారు. గ్రామస్తులు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, క్షేత్రస్థాయి పరిశీలన లేకపోవడమే దీనికి ప్రధానకరమని, వారిని నమ్ముకున్న కుటుంబం రోడ్డున పడిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు మృతుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై పెండ్యాల ప్రభాకర్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# వామ్మో..! మర్రిగూడ ఆర్టీసి బస్టాండ్ ఆవరణం!!



**మర్రిగూడ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** మర్రిగూడ మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ ఆవరణం ప్రయాణీకులకు భయానకంగా మారింది. చినుకు పడితే చిత్తడిమయంగా మారి గుంతల్లో నీరు నిలిచి బస్సు లకు, ప్రయాణీకులకు ఇబ్బందిగా మారడంతో ప్రయాణీకులు ఆందోళన చెందుతున్నారు. మర్రిగూడ బస్టాండ్‌లో నల్లగొండ ఆర్టీసి అధికారులు ఏర్పాటు చేసిన దుకాణాల నుండి నెలకు సుమారు రూ. 27 వేల వరకు వసూలు చేస్తున్నారనేది సమాచారం. బస్టాండ్ ఆవరణలో ఏర్పడిన గుంతలను పూడ్చడం, మరుగుదొడ్ల మరమ్మత్తులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. బస్టాండ్ ఆవరణలోకి నల్లగొండ, మిర్యాలగూడ, ఇబ్రహీంపట్నం, దేవరకొండ తదితర డిపోలకు చెందిన ఆర్‌టిసి బస్సు లు రాకపోకలు కొనసాగుతున్నాయి. ప్రతి రోజు వందలాది మంది ప్రయాణీకులు ప్రయాణిస్తుంటారు. బస్టాండ్ ఆవరణలో బస్సు ఎక్కాలన్నా, దిగాలన్నా ప్రయాణీకులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు కనీస మరమ్మత్తు చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినటుల వ్యవహరించడంతో ప్రయాణీకులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. తక్షణం మరమ్మత్తు చర్యలు చేపట్టి ఇబ్బందులు తీర్చాలని పలువురు ప్రయాణీకులు కోరుతున్నారు.

# అధికారుల బెదిరింపులకు పోరాటాలు ఆగవు

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త

అధికారుల బెదిరింపులకు అంగన్వాడీ ఉద్యోగుల పోరాటాలు ఆగవని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. గత మూడు రోజులుగా కొండమల్లేపల్లి పట్టణంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్క రించాలని కోరుతూ చేపడుతున్నటువంటి మూడవరోజు సమ్మెలో పాల్గొని వారికి మద్దతు తెలిపి అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాంతి యుతంగా సమ్మెచేస్తుంటే ఐసిడిఎస్ అధికారులు టీచర్లను బెదిరిస్తున్నారని దీనిని సిఐటియు సంఘం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వారికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ను వెంటనే అమలు చేయాలని అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమాలను చేపడ తామని అన్నారు. ఈనెల 14వ తేదీన సిడిపిఓ ఆఫీసులను, 16వ తేదీన ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయాన్ని, 20వ తేదీన కలెక్టరేట్ ఆఫీసుల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీని ఉద్యోగులు ఎవరూ కూడా అధికారుల బెదిరింపులకు భయపడవద్దని తమ హక్కులు సాధించుకునేంతవరకు సమ్మెలో పాల్గొని పోరాటాలు చేయాలని



పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నల్ల వెంక టయ్య, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, బిజిలి లింగయ్య, ఎండి రహీం, జూలూరు వెంకటరాములు, బుర్రి పరిపూర్ణ, అంగన్వాడీ ఉద్యోగులు శోభ, జ్యోతి, రాణి, మరియమ్మ, కళ్యాణి, పార్వతి, కవిత, భారతమ్మ, అరుంధతి, శాన్వి, నిర్మల తదితర అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్‌భవ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్‌పర్సన్

కోదాడ టౌన్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్రంలో ఆయుష్మాన్‌భవ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆన్‌లైన్‌లో ప్రారంభించగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో, అర్బన్ పిహెచ్‌సిలో బుధవారం నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సి పల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుష్మాన్‌భవ పథకం పథకం ద్వారా దేశంలో ఎక్కడైనా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒక్కో కుటుంబానికి సంవత్సరానికి రూ. 5 లక్షల వరకు చికిత్స చేయించుకోవచ్చన్నారు. లబ్దిదారులకు ఆరోగ్య సంర క్షణ సేవలను నగదు రహితంగా ఇది అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహ, డాక్టర్లు సురేష్, విజయ్, రాకేష్, వైష్ణవి, సుమంజలి, నర్సింగ్ సూపరింటెండెంట్ మంగమ్మ తది తరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణపై విద్యార్థులకు అవగాహన

చౌటుప్పల్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త



రహదారుల్లో వాహనాలను నడిపే వ్యక్తులు విధిగా లైసెన్సులు తీసుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ ఎస్.కిష్టయ్య అన్నారు. ట్రాఫిక్ సిఐ సైదులు ఆదేశాల మేరకు బుధవారం ప్రభుత్వ పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా అంశాలపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఓవర్ స్పీడు వెళ్లకూడదన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని, వాహనాన్ని తీసే ముందు టైర్లల్లో గాలి సరిగ్గా ఉందా లేదా అన్న విషయంను పరిశీలించిన తర్వాత వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎఎస్ఐ ఇద్దయ్య, హెచ్‌సి విష్ణువర్ధన్ తదితరులున్నారు.

## జీవాల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బీబీనగర్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం పెంపకం దారులకు సమకూర్చిన జీవాల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్ గుప్తా అన్నారు. బీబీనగర్‌లో రెండో విడత జీవాల పంపిణీలో భాగంగా మంజూరు అయిన 9 యూనిట్ల జీవాలను బుధవారం పెంపకం దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు దస్తగిరి, మాజీ ఎంపిటిసి కడెం చంద్రశేఖర్, పశువైద్య అధికారి ఉషా, కో-ఆప్షన్ సభ్యులు మంగ అశోక్, బండల ప్రసాద్, పొట్ట అంజి, గొల్లకురుమ సంఘం నాయకులు బింగి జంగయ్య, మంగ లింగేష్, పెరబోయిన నరేష్, సోమ ముత్యాలు, కుమార్, శంకర్, పశువైద్య సిబ్బంది తదితరులున్నారు.

## వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి

నడిగూడెం, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడిగా చాకిరాల గ్రామానికి చెందిన మిట్టగణుపుల ముత్యాలును నియమించారు. ఈ మేరకు ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి కమిటీని బలోపేతం చేసి సమస్యల పరిష్కారానికి పోరాడుతామన్నారు. తనపై నమ్మకంతో పదవిని ఇచ్చిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకం పట్ల పలువురు హర్షం ప్రకటించారు.

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడు జెర్రిపోతుల వీరయ్యగౌడ్

అనంతగిరి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త



భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడిగా మండల పరిధిలోని రాఘవాపురం గ్రామానికి చెందిన జెర్రిపోతుల వీరయ్యగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వీరయ్యగౌడ్ మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి కమిటీని బలోపేతం చేసి సమస్యల పరిష్కారానికి పోరాడుతామన్నారు. తనపై నమ్మకంతో పదవిని ఇచ్చిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకం పట్ల పలువురు హర్షం ప్రకటించారు.

## అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్‌లు నెరవేర్చాలి

**...లాలు నాయక్**



చింతపల్లి,13సెప్టెంబర్,(ప్రభాతవార్త:

అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌లు వెంటనే పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలు నాయక్ డిమాండ్ చేశారు.బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు,ఆయాలు చేస్తున్న 3వ రోజు సమ్మెకు ఆయన వారికి మద్దతు తెలిపి దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న అంగన్వాడీ ఉద్యోగులను క్రమబద్ధీకరించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు.కనీస వేతనం, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని,ప్రమాదబీమా,గ్రాడ్యువిటీ చెల్లించాలని లాలు నాయక్ డిమాండ్ చేశారు. లేని ఎడల అంగన్వాడీల పక్షాన బిజెపి పోరాడుతుందని ,ఎంతటికైనా తెగిస్తుందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం లాలు నాయక్ జన్మదినం కావడంతో పలువురు ఆయనకు శుభా కాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి మండల ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీను ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దావ శ్రీను,రమణారావు,కుక్కడపు రామకృష్ణ,సముద్రాల నగేష్, బాల్ జంగయ్య,మహేందర్‌రెడ్డి,ఉప్పర మునికిరణ్, సంతోష్ నాయక్, గుండ్లపల్లి లక్ష్మణ్, పగిళ్ల సాగర్, బిజెపి పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## సహజ సిద్ధమైన మట్టి గణపతి విగ్రహాలని పూజిద్దాం : కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:



వినాయకచవితి సందర్భంగా ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూల, సహజ సిద్ధమైన రంగులను ఉపయోగించి తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాలని పూజిద్దాం అని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారు రూపొందించిన పోస్టర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16న నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో 2000 మట్టి గణపతి విగ్రహాలని ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నల్లగొండ ఆర్‌డిఓ రవి, పర్యావరణ ఇంజినీర్ సురేష్‌బాబు, తహశీల్దార్ శ్రీనివాస్, పర్యావరణ శాస్త్రవేత్త డా. పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి మండల కమిటీ అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్ ఆధ్వర్యంలో ఏపి సిఎం జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక నేరగాడు ఐన జగన్ 16 నెలల పాటు జైలుపాలు అయ్యాడని, ఎలాంటి మచ్చలేని చంద్రబాబును జైలుపాలు చేయడం అతడి నేర చరిత్రకు నిదర్శనమన్నారు. బాబుపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఉప సంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్యాల విజయ్‌కుమార్, కొలను వేణుగోపాల్‌రెడ్డి, నీళ్ల జంగయ్య, విడం వెంకటేశం, తండ వెంకన్న, సామ రాంరెడ్డి, బొడిగె నర్సింహ, వలిగొండం మాధవులు, లాలు, మురళీధర్, జలందర్ తదితరులున్నారు.




# సంక్షేమ పథకాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

మునగాల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

ఉద్యమకారులకు సంక్షేమ పథకాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అక్టోబర్ 1న కోదాడలో జరిగే గద్దరన్న యాదిలో సంస్మరణ సభకు యువత కదం తొక్కాలని ఉస్మానియా యూనివర్సిటీ జెఎసి నాయకులు కందుల మధు, టిఎస్‌యు అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్‌లు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని ఆకుపాములలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యమకారులు ఏకం కావాలన్నారు. ఉద్యమ కారులను గుర్తించిన రాజకీయ పక్షాలకే తమ మద్దతు ఉంటుందన్నారు. తెలంగాణ ఉద్యమ తొలిదశ నుండి మలిదశ వరకు జీవిత కాలం త్యాగం చేసిన ఉద్యమకారుల కుటుంబాలకు సంక్షేమ పథకాల్లో 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమరుడైన నడిగూడెం విద్యార్థి నాయకుడు కనకరాజు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాడని, పోరాటానికి



చిహ్నంగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ పోలంపల్లి బాబు, పోలంపల్లి సైదులు, శ్రీను, కేశగాని ఉపేందర్, సిహెచ్. మధు, రమేష్‌రెడ్డి, కాసాని రమేష్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల అకలి , కేకలను పట్టించుకోని ప్రభుత్వం: సీఐటీయు


హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 13:

ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, అయాల అకలి, కేకలను పట్టించుకోవడం లేదని సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు అవేదన వ్యక్తం చేశారు. బుధవారం అంగన్‌వాడీ టీచర్లు, అయాల సమ్మె మూడవ రోజు సాయంత్రం హాలియాలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగులు అకలి కేకలతో అలమటిస్తూంటే ప్రభుత్వాలు అనుచర వర్గంతో చర్చలు జరుపుతున్నట్లుగా నటిస్తూ చచ్చిన తర్వాత బొంద ఖర్చులకు మాత్రమే పెంచుతామని వేతనాలను పెంచలేమని చేతులేత్తేస్తూ ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా అంగన్‌వాడీలకు 26వేలు వేతనం అమలు చేసి, రెగ్యులర్ చేయాలని లేని పక్షంలో ప్రజా సంఘాల మద్దతు కూడగట్టుకొని ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మనెమ్మ, సుగుణమ్మ, ప్రసన్నలక్ష్మి, ఫార్విన్, శారద, అచ్చమ్మ, రజిత, ఎల్లమ్మ, వెంకటమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ విద్యానిధికి రూ. 50 వేల విరాళం

కోదాడ రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో బుధవారం గవర్నర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్‌బాబు వాసవి క్లబ్ విద్యానిధి అయిన కెసిజిఎఫ్ నిధిలో జమ చేయమని జిల్లా గవర్నర్ వంగవీటి వెంకట గురుమూర్తికి రూ. 50 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ గవర్నర్ వెంకటగురుమూర్తి వాసవి క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్‌బాబుకు ప్రశంసాపత్రంతో పాటు గోల్డ్ పిన్‌ను అందజేసి గోల్డెన్ బిరుదును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా గవర్నర్ వంగవీటి గురుమూర్తి, రీజియన్ చైర్మన్ జగిని ప్రసాద్, వంగవీటి లోకేశ్వరరావు, కొమరబండ జోన్ చైర్మన్ బుస్సా అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వృక్షశాస్త్రంలో డాక్టరేట్ పొందిన సోమపంగు బాబు

కోదాడ టౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



ఉస్మానియా యూనివర్సిటీలో వృక్షశాస్త్ర విభాగం నందు స్టడీస్ అన్ ఎంజియో స్పెర్మిక్ ఫ్లోరా ఆఫ్ వెట్ ల్యాండ్స్ అండ్ ఇట్స్ సరౌండింగ్ ఏరియాస్ ఇన్ ఖమ్మం డిస్ట్రిక్ తెలంగాణ స్టేట్ అంశం ప్రొఫెసర్ ఎ. సబితారాణి పర్యవేక్షణలో థీసిస్ సమర్పించి నందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం సోమపంగు బాబుకు పిహెచ్‌డి పట్టాను ప్రధానం చేశారు. కోదాడ మండలంలోని లక్ష్మీపురంకు చెందిన సోమపంగు బాబు గ్రామంలో మొదటి డాక్టరేట్ పొందిన వ్యక్తి కాగా ప్రస్తుతం ఖమ్మంలోని ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు వృక్షశాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ సోమపంగు బాబును నాటి గురువైన ఈవీరెడ్డి విద్యా సంస్థల చైర్మన్ గింజల రమణారెడ్డి, అప్పిరెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## రేషన్ దుకాణం ప్రారంభించిన సర్పంచ్ పల్లి రమణ

మునగాల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మండల పరిధిలోని రేపాల గ్రామంలో నూతనంగా రేషన్ షాపును స్థానిక సర్పంచ్ పల్లి రమణ వీరారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ డీలర్ గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సకాలంలో రేషన అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు గొల్లపూడి శ్రీనివాస్, రేషన్ డీలర్ మాచర్ల వాణి రామలింగయ్య, గ్రామ పెద్దలు గోగిరెడ్డి వెంకటరెడ్డి, చిట్యాల నర్సిరెడ్డి, పొనుగోటి రంగా, పేరెల్లి వెంకన్న, సారిక పెద్దరామయ్య, గుండు దేవదాసు, వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

మునగాల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు అలుగూరి బుచ్చయ్య దశదినకర్మను బుధవారం వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మాతిరెడ్డి బుచ్చయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, కాలె సామేలు, గంగుల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బిశ్వాల్ కమిటీ నివేదికను విస్మరించిన ప్రభుత్వం

నడిగూడెం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టులు 25 వేల వరకు ఖాళీలు ఉండగా కేవలం 5089 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం అన్యాయమని, రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తుందని మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు బెల్లంకొండ నవీన్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. బిశ్వాల్ కమిటీ నివేదికను ప్రభుత్వం విస్మరించిందన్నారు. రాష్ట్రంలో 19 వేలు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కమిటీ అంచనా వేసి నివేదికను అందజేసినప్పటికీ ప్రభుత్వం మాత్రం పట్టించుకోలేదన్నారు. నిరుద్యోగులను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని ఆశించగా నిరాశే ఎదురైందన్నారు. టిఆర్‌టికి ధరఖాస్తులు చేసుకునేందుకు ఫీజు రూ. 1000లకు పెంచడం నిరుద్యోగులపై భారం పడిందన్నారు. ఓటు అనే ఆయుధంతో కెసిఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఓటమి తప్పదన్నారు.

## నియోజకవర్గ స్థాయి క్రీడలు

నడిగూడెం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెంలో ఈ నెల 14, 15 తేదీలలో రెండు రోజుల పాటు కోదాడ నియోజకవర్గ పాఠశాలల స్థాయి(ఎస్‌జిఎఫ్) క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో సలీం షరీఫ్, ఎస్‌జిఎఫ్ కార్యదర్శి ఎండి అజంబాబా తెలిపారు. స్థానికంగా బుధవారం జరిగిన అధికారుల, ప్రధానోపాధ్యాయులు, పిఇటిల సమావేశంలో వారు మాట్లాడారు. ఉదయం 9:30 గంటలకు క్రీడాకారులు వయస్సు ధృవీకరణ పత్రంతో హాజరు కావాలన్నారు. అండర్-14, అండర్-17 విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ పిఇటిల సంఘం అధ్యక్షుడు పాతకొట్ల ప్రకాష్, కిరణ్‌కుమార్, సంజీవరెడ్డి, రియాసత్‌అలీ, నాగేశ్వరరావు, శోభన్‌బాబు, శ్రీనివాసరావు, మౌలానా, మిరాజుద్దీన్, కత్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జెఎల్ పరీక్షకు ఆలస్యంగా వచ్చిన 8 మంది అభ్యర్థులు

కోదాడ రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



పట్టణంలోని సన ఇంజనీరింగ్ కళాశాలలో జెఎల్ పరీక్షకు ఆలస్యంగా వచ్చిన 8 మంది అభ్యర్థులను కాలేజి యాజమాన్యం అనుమతించలేదు. దీంతో జెఎల్ అభ్యర్థులు ఎనిమిది మంది కాలేజి గేటు ముందు ఆందోళనకు దిగారు. 12 సంవత్సరాల నిరీక్షణ ఒక్క నిమిషంలోనే అయిపోయిందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజి యాజమాన్యం మహిళలనే గౌరవం లేకుండా దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. బిటెక్ పరీక్షలు ఒకవైపు, జెఎల్ పరీక్షలు మరో వైపు సన కాలేజి యాజమాన్యం నిర్వహించగా జెఎల్ అభ్యర్థులు తెలియకుండా బిటెక్ పరీక్షల అభ్యర్థుల లైన్‌లో నిలబడ్డారు. జెఎల్ పరీక్ష గేటు మూసే సమయానికి బిటెక్ అభ్యర్థులు జెఎల్ పరీక్ష నడుస్తుందని చెప్పగా అప్పటికే జెఎల్ పరీక్ష గేటు మూసి ఉన్నాయని అభ్యర్థులు తెలిపారు. యాజమాన్యాన్ని బతిమాలగా కనుకరించకపోవడంతో అభ్యర్థులు వెనుదిరిగారు.

# సోనియాగాంధీ సభతోనే కెసిఆర్ ప్రభుత్వం పతనం

- మంత్రి కెటిఆర్ ఓ బచ్చగాడు
- జగదీష్‌రెడ్డి పవర్‌లేని మంత్రి
- విలేకరుల సమావేశంలో భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

*నల్లగొండటౌన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*



ఈనెల 17న కొంగర కలాన్‌లోజరిగే సోనియా గాంధీ సభతోనే కెసిఆర్ ప్రభుత్వం పతనం ఖాయమని మాజీ మంత్రి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంఎన్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. తెలంగాణలో వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 70 నుండి 80 అసెంబ్లీ సీట్లు గెలిచి అధికారం చేపట్టబోతున్నామని ఆయన జోస్యం చెప్పారు. రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కెటిఆర్ ఓ బచ్చాగాడు అని దుయ్యబట్టారు. ఆయన ఐటి మంత్రి కాదు, ఓ విదేశాంగ మంత్రిగా వ్యవహరి స్తున్నాడని పేర్కొన్నారు. నెలకు 15రోజులు విదేశాలలో ఉండే కెటిఆర్‌కు తెలంగాణ ప్రజల అవసరం ఏమి తెలుస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ఉద్యమంలో కాంగ్రెస్ పాత్ర లేదంటావా కెటిఆర్ అనిఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ దయ వల్లనే తెలంగాణ ఏర్పడిందన్నారు. బానిసత్వ పార్టీ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పార్టీ అన్నారు. తండ్రి కొడుకులకు సఖ్యత లేదు ఇక ప్రభుత్వంలోకి ఎలా వస్తారని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా ఎస్ఎల్‌బిసి సొరంగ మార్గం ఎందుకు పూర్తి చేయడం లేదని కోమటిరెడ్డి ప్రశ్నించారు. మం త్రి జగదీష్‌రెడ్డి పవర్‌లేని ఓ పవర్ మంత్రి అతని గురించి మాట్లాడే అవసరం లేదన్నారు. ఉమ్మడి నల్లగొండ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు లేవని తెలిపారు. రేపటి నుండి నల్లగొండలో ప్రచారం మొదలు పెడుతున్న గతంలో కంటే ఎక్కువ ఓట్ల మెజార్టీతోఉమ్మడి రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నల్లగొండ గెలుస్తుందని తెలిపారు. సూర్యపేట ఒట్టె జానయపై పెట్టిన అక్రమ కేసులు మంత్రి జగదీష్‌రెడ్డికి జానయ్యతల్లి పెట్టి చురకలు అని చెప్పారు. ఒట్టె జానయ్య కాదు ఉట్టి జానయ్య కాదు గట్టి జానయ్య, జగదీష్‌రెడ్డికి సినిమా చూపిస్తాడని అన్నారు. 17న జరిగేసోనియా గాంధీ విజయభేరి సభకు భారీగా జన సమీకరణ చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలలో స్థానిక లీడర్లకు కమీషన్ల పై హైకోర్టుకు వెళతానని తెలిపారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రజాస్వామ్యాన్ని చంపేలా కుట్రలు

- షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలి
- బిజెపి, కాంగ్రెస్ పార్టీలవి పగటి కలలే
- జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని భారీ ఎత్తున జరుపుతాం.
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

*నల్లగొండటౌన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*



కేం ద్రం ప్రజాస్వామ్యాన్ని చంపేలా కుట్రలు చేస్తుందని, షెడ్యూల్ ప్రకారం 5 రాష్ట్రాలలో ఎన్నికలు నిర్వహించాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డారు. సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యతా దినోత ్సవాన్ని పెద్ద ఎత్తున జరుపుతామని ఈ వేడుకలలో ప్రజలు వెల్లువలా పాల్గొనాలని పిలుపి నిచ్చారు. సెప్టెంబర్ 17నాడు మరోసారి అమరులను స్మరించు కుందామని పేర్కొన్నారు. కేంద్రం ఏదో కుట్ర చేస్తూ జమిలి ఎన్నికలపేరుతో గందరగోళం సృష్టించిందని మండిపడ్డారు. అన్ని కుట్రలు చేసి ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావాలనే కేంద్రం ప్రయత్నం చేస్తుందని దుయ్య బట్టారు. మినీ జమిలి ఎన్నికలు జరిపేలా కూడా కేంద్రం కుట్రలు చేస్తుందని అన్నారు. రాజకీయ పార్టీలను గందరగోళంలోకి నెట్టి న్యూసెన్స్ చేస్తూ కేంద్రం గట్టు ఎక్కాలనే దురాలోచనలో ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం తెలంగాణ ప్రజలు కెసిఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ఆరోపణలు చూస్తుంటే నవ్వువస్తుందని కెసిఆర్ మంత్రివర్గంలో ద్రోహులు ఉన్నారని అంటున్న కాంగ్రెస్ ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. కాంగ్రెస్‌లో తెలంగాణ ద్రోహులు తెలంగాణ వ్యతిరేకులు చేరారని షరి ్మల కూడా కాంగ్రెస్‌లో చేరుతుందన్నారు. కెటిఆర్ సమర్థుడు, గొప్పగా చదువుకున్నవ్యక్తి వల్లనే ఆయనపై అనవసర ఆరోపణలు చేయడం కాంగ్రెస్‌కు తగదన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలవి పగటి కలలే బిఆర్ఎస్ వల్లనే సుస్థిరమైన పాలన ఉంటుందని తెలిపారు.

## డెంగ్యూ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*చిట్యాల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*



డెంగ్యూ జ్వరంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని 9వ వార్డులో వైద్యాధి ,కారి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించి వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ప్రజలు ఇంటి వద్ద టైర్లలో, చిన్నపాటి గుంతలలో నీరు నిల ్వ లేకుండా చూడాలన్నానరు. డెంగ్యూ వ్యాధి సోకిన వారు ప్రైవేట్ ఆసుపత్రుల కన్నా ప్రభుత్వ ఆసు పత్రుల్లో చికిత్స పొందాలని, అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగ స్వామి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, నాయకులు జగిని భిక్షంరెడ్డి, దాసరి నర్సింహ, చిత్రగంటి ప్రవీణ్, చింతపల్లి భిక్షం, కంభంపాటి నర్సింహ, శేఖర్, అగు అశోక్, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ ఆర్థిక సహాయం అందజేత

*నార్కట్‌పల్లి, 13 సెప్టెంబర్ ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన దాసరి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మృతదేహ ఆనికి పూల మాలలు వేసి నివాళులు అరి ్పంచి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.వారి కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మాదగోని నర్సింహ్మ గౌడ్ మృతి చెందగా ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## గుర్తు తెలియని కారు ఢీ కొని వ్యక్తి మృతి

*దేవరకొండ,13సెప్టెంబర్,ప్రభాతవార్త:*



పంచర్ షాప్ వద్దకు వచ్చి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని కారు ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలం లోని ఎక్స్ రోడ్డువద్ద మంగళ వారం రాత్రి చోటు చేసు కుంది.ఈ ఘటనకు సంబందించి సిఐ నాగభూషణం బుధవారం వివరాలు తెలిపారు.ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఉసిరికాయ గ్రామానికి చెందిన చిమ్మల నరేష్ బొగ్గులలారీ లోడ్‌తో టేకులపల్లి నుండి కర్నూలు వెళుతుండగా,మార్గమద్యలో పడమటి పల్లి గ్రామం వద్ద లారీ టైర్ పంక్చర్ కావడంతో అక్కడ గల పంచర్ షాపు వద్ద లారీ ఆపగా,అక్కడ ఎవరూ లేకపోవడంతో లారిని అక్కడే వదిలేసి కొమ్మేపల్లి ఎక్స్ రోడ్డు వద్ద గల పంచర్ షాపుకు వెళ్లి మంగళవారం రాత్రి 10:30 సమయంలో రోడ్డు దాటుతుండగా, గుర్తు తెలియని కారు అతివేగంగా ఢీ కొట్టడంతో నరేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.మృతుని బంధువు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాపునత చేస్తున్నట్లు సిఐ వెల్లడించారు.

## డిజిటల్ లెసన్ ప్లాన్, హాజరు నమోదుపై శిక్షణ


*నార్కట్‌పల్లి, 13 సెప్టెంబర్ ప్రభాతవార్త*



విశ్వవిద్యాలయంలో పాఠ్యప్రణాళికలు మరియు హాజరు నమోదును మరింత పారదర్శకం మరియు సులభతరం చేసే ప్రక్రియలో భాగంగా ఎక్స్‌ట్రీమ్ ఇన్ఫర్మేషన్ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు.సంస్థ ప్రతినిది నాగేందర్ డిజిటల్ విధానంలో లెసన్‌ప్లాన్ నమోదు, హాజరు నమోదు, అకౌంటింగ్ విధానం పై అధికారులకు వివరించారు.ఈ విధానం ద్వారా మరింత పారదర్శకంగా సులభతరమైన సేవలను అందించడం సాధ్యమవుతుందని అన్నారు.విద్యార్థులు మరియు భాగస్వాములకు మరింత జవాబుదారీ తనము పెంచే విధంగా సాంకేతికతను వినియోగించడం అవసరం అని ఉప కులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు.ప్రతి రోజు బోధించే అంశాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించే అవకాశం ఈ విధానంవల్ల లభిస్తుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ తుమ్మ కృష్ణారావు, ఓఎస్‌డి అల్వాల రవి, ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, అధ్యాపకులు రేఖ, ఆకుల రవి, శ్రీదేవి, ప్రశాంతి, మారం వెంకటరమణారెడ్డి, మద్దిలేటి,ఎమ్ సాగర్ తదితరు అధ్యాపకులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ కాంగ్రెస్ నేతలు

*దేవరకొండ,13సెప్టెంబర్,ప్రభాతవార్త:*



టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని దేవరకొండ కాంగ్రెస్ నేతలు బుధవారం హైద్రాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.టిపిసిసి మెంబర్ కేతావత్ బిల్యానాయక్, ఎలక్షన్ కమిటి మేనేజ్‌మెంట్ వైస్ చైర్మన్ జగన్, లాలు నాయక్,అఖిలభారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు వాడిత్య రమేష్ నాయక్ , టిపిసిసి మెంబర్ రవి నాయక్‌లు రేవంత్‌రెడ్డిని కలిసి పలు అంశాలపై చర్చించారు.నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి వంటి విషయాలు మాట్లాడారు.ఈ నెల 17న రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జరిగే సోనియాగాంధీ విజయభేరి సభకు కాంగ్రెస్‌పార్టీ శ్రేణులను తరలిస్తామని,అంకిత భావంతో పని చేసి దేవరకొండలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడానికి కృషి చేస్తామని వారు తెలిపారు.అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, బిఆర్ఎస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేవంత్ రెడ్డి వారికి సూచించినట్లు తెలిపారు.

# రేషన్ కార్డుల సమస్యలు పరిష్కరించాలి

**- 14 రకాల నిత్యావసర వస్తువులు సబ్సిడి ధరలకు పంపిణీ చేయాలి**

**- ఆశాలత ఐద్వా కేంద్ర కమిటి సభ్యురాలు**



*నల్లగొండటౌన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో గత 9 సంవత్సరాలుగా రేషన్ కార్డుల పంపిణీ లేదని 14 రకాల నిత్యావసర సరుకులు సబ్సిడి ధరలకు రేషన్‌షాపుల ద్వారా అందించాలని ఐద్వా కేం ద్ర కమిటి సభ్యురాలు కె.ఎన్.ఆశాలత డిమాండ్ చేశారు. బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం నల ్లగొండ జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆశాలత మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులకు గత నాలుగు సంవత్సరాలుగా ఆన్‌లైన్ చేయడం జరిగిందని, నేటికి అవి అమలుకు నోచుకోలేదని అన్నారు. నూతనంగా పెళ్లయిన పిల్లలు కలిగిన రేషన్ కార్డులలో నమోదుకు అవకాశం లేదని అన్నారు. రేషన్ షాపులు ప్రజలకు అందుబాటులో ఉండాలని కిలోమీటర్ల మేర నడిచి వెళ్లాల్సిన పరిస్తితి బియ్యం ఉచితంగా లభించినా ఆటో కిరాయిలు రూ.50 అవుతున్నాయని, నూతన రేషన్ షాపులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలను ఎత్తివేయాలని సబ్సిడీలు ఎందుకని అంటు న్నారని ప్రజలు సరైన పోషకాహారం తినలేని పరిస్థితులు దాపురిస్తాయని, ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు ఆందోళనకు గురి అవుతారని అన్నారు. ఎరుగుతున్న ధరలతో కొనలేని తినలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. మ హిళలు సరైన ఆహారభద్రత లేక పోవడం వలన రక్తహీనతకు గురవు తున్నారన్నారు. శిశుమరణాల రేటు భారత దేశంలో పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి పనులకు బడ్జెట్ కేటాయింపులు చేసి ఉపాధి పనులు కల్పించాలని పట్టణ కేంద్రాలలో ఉపాధి పనులు కల్పించాలన్నారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావితి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. మహిళలకు పావలా వడ్డీ రుణాలు అందించడం లేదని, బ్యాంక్ గ్యారంటీ లేకుండా రూ.5లక్షలు రుణాలివ్వాలన్నారు. ఉజ్వల గ్యాస్ పథకం ఉచితంగా అందించి ధరలు రెట్టింపు చేశారన్నారు. ఉజ్వల గ్యాస్ సబ్సిడి అందడం లేదన్నారు. మహిళలకు భద్రత కరువైందన్నారు. శ్రమకు తగ్గ వేతనం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక ్కరికి జీవిత బీమా అందించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి, ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, పాదూరి గోవర్దన, జిల్లా కమిటి సభ్యులు ఎండి.సుల్తానా, ఊర్మిళ, పూలమ్మ, పద్మ, మంజుల, సాయమ్మ, జయమ్మ, ఆండాలు, శైలజ, నూర్జహాన్, మరియమ్మ, లక్ష్మమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.




## రేషన్ దుకాణాల్లో వేలిముద్రల సేకరణ ప్రారంభం


*నాగార్జునసాగర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:*



నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని రేషన్ దుకాణాల్లో తెల్లరేషన్ కార్డు వినియోగదారుల వేలి ముద్రల సేకరణ ప్రారంభం అయ్యిందని నాగార్జున సాగర్ సంఘమిత్ర ఈఓ వెంకటయ్య తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెల్లరేషన్‌కార్డు వినియోగదారులు అందరూ రేషన్ దుకాణంలో నిర్వహించే వేలిముద్రల నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. రేషన్ సరుకులు పంపిణీ పారదర్శకతకు బోగస్ రేషన్ కార్డులను అరికట్టేందుకు ప్రభుత్వం ఈకెవైసి కార్యక్రమాన్ని చేప

## అభివృద్ధికి ఆదర్శంగా నిల్చిన అన్నంపట్ల గ్రామం

*బీబీనగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*




స్వచ్ఛా సర్వేక్షణ్ గ్రామీణ 2023 కార్యక్రమంలో భాగంగా బీబీనగర్ మండల ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికైన అన్నంపట్ల గ్రామ సర్పంచు బొక్క వసుమతి జైపాల్‌రెడ్డిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిల చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచు వసుమతి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కేసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని బలోపేతం చేయడం కోసం అధిక నిదులు మంజూరు చేశారన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహం ఇస్తుందన్నారు. గ్రామాభివృద్ధికి తాను చేసిన సేవలను గుర్తించి ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డులను అందించి సత్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి, మండల స్థాయి అధికారులకు, అన్నంపట్ల పాలకవర్గం, గ్రామ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ విజయభేరిని విజయవంతం చేయాలి

**..డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్,**

**మాజి ఎమ్మెల్యే బాలు నాయక్**

*దేవరకొండ,13సెప్టెంబర్,ప్రభాతవార్త:*

ఈ నెల 17న రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, దేవరకొండ మాజి ఎమ్మెల్యే బాలు నాయక్‌లు అన్నారు. బుధవారం దేవర కొండ పట్టణంలో బాలు నాయక్ అధ్యక్షతన నియోజవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల నేస్తం కాంగ్రెస్ పార్టీ అభయ హస్తంఅని,వివిద వర్గాలకు అమలు చేసే డిక్లరేషన్ లోని అంశాలను కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి రాగానే అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర దివాలా తీసిం దని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలిపారు. బహిరంగ సభ విజయవంతం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు జాల నరసింహారెడ్డి, సిరాజ్ ఖాన్, మాధవరెడ్డి, ఏవి రెడ్డి, యునుస్, దేవరకొండ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడినడ, డిండి మండల పార్టీ అధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, పవన్,పార్వతి, బుజ్జి ,లక్ష్మి, రామ్‌సింగ్, కిన్నెర హరికృష్ణ,పార్టీ నాయకులు , కార్యకర్తలు , పాల్గొన్నారు.



## కెసిఆర్ పాలనలో అన్నిమతాలకు సముచిత స్థానం


*దేవరకొండ,13సెప్టెంబర్,ప్రభాతవార్త:*

అన్ని వర్గాల నాయకులను కాపాడుకుని, అన్ని మతాలను గౌరవించే నాయకుడు కెసిఆర్ అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్ల గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.బుధవారం దేవర కొండ పట్టణంలో రూ. 14.22 లక్షలతో చేపడుతున్న ముస్లీం మైనార్టీల ఖబరస్తాన్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడంతోపాటు మైనార్టీ సంక్షేమంలో తెలంగాణ యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కులమతాల ఐక్యతను పెంచిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కె తక్కుతుందని ఆయన కొనియాడారు.మైనార్టీలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు వెచ్చించి వారి ఆదుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రహత్ అలీ, కమీషనర్ వెంకటయ్య, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, ముడవత్ జయప్రకాష్ నారాయణ, పల్లెపు అశోక్, తౌఫిక్ ఖాద్రి, ఇలియస్, చిత్రం ప్రదీప్, బొడ్డుపల్లి కృష్ణ, బురన్; బాబా, అఫ్రోజ్, జావిద్ ముక్తి, ఏఈ రాజు, అబ్దుల్ హాక్, జాఫర్,తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఘన సన్మానము


*చౌటుప్పల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*



రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరించిన తాళ్లసింగారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డిని ఆ గ్రామ మాజీ సర్పంచు సుర్వి నర్సింహాగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడంలో ప్రధానోపాధ్యాయులు అందించిన సేవలు మరువలేనివన్నారు. ఆయన అందించిన సేవలను ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర స్థాయిలో అవార్డులను అందించి గుర్తించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ జంపాల కవిత కృష్ణ, ఉపాధ్యాయులు రేగట్టె రాజిరెడ్డి, గ్రామస్తులు కొసనం భాస్కర్‌రెడ్డి, నల్ల అంజయ్య, దొనకొండ కృష్ణ, బొంగు యాదయ్య, నల్ల గణేష్, దాసు, బాలయ్య, సుక్క సుదర్శన్, ప్రవీణ్, ఉడతల నర్సింహా, శ్రీశైలం, కిష్టయ్య, పాండు, శ్రీను, మారయ్య, స్వామి, పెంటయ్య, సుర్వి కలఈర్తి, బొంగు ప్రియాంక, మట్టిపలి ్ల సాలమ్మ, మహేష్ తదితరులున్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీగా సంస్థాన్‌నారాయణపురం

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*




స్వచ్ఛా సర్వేక్షన్ గ్రామీణ్ 2023లో భాగంగా జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికైన నారాయణపురం గ్రామ పంచాయతీ సర్పంచు శికిలమెట్ల శ్రీహరికి బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులున్నారు.



# తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఆదుకోవాలి

**చిట్యాల, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త)**

తెలంగాణ ఉద్యమంలో పార్టీ సీనియర్ నాయకులను, ఉద్యమకారులను ఇకనైనా గుర్తించి తగిన ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ సీనియర్ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కూనూరు సంజయ్‌దాస్ గౌడ్ అన్నారు. మున్సిపాలిటీలోని బాల నర్సింహా స్వామి ఆలయం వద్ద తెలంగాణ ఉద్యమ కారుడు జోగు అశోక్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ ఉద్యమకారులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలం గాణ ఉద్యమం కోసం, బిఆర్ఎస్ పార్టీ కోసం ఎంతో మంది ఉద్యమకారులు పార్టీ సీని యర్లు త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యమం లో బడుగు బలహీనవర్గాలు, దళితులు ఎక్కువ మంది కార్యకర్తలు పాల్గొన్నారన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో గుర్తింపు లేదని ఆయన



ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఉద్యమ కేసుల్లో జైలు కెళ్లారని, జైల్లోనే నిరహార దీక్షలు చేసిన చరిత్ర ఉందని ఆయన అన్నారు. పార్టీ కార్యక్రమాలకు గానీ ప్రభుత్వ కార్యక్రమాలకు గానీ ఆహ్వానం అందడం లేదని ఇకనైనా ఆహ్వానించాలని ఆయన కోరారు. సీఎం కెసిఆర్, మంత్రి జగదీష్‌రెడ్డిలే నకిరేకల్ నియోజక వర్గంలోని ఉద్యమకారులను పిలిపించుకుని వారి బాగోగులను మాట్లాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. త్వరలో మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసి ఉద్యమ కారులు ఎదుర్కొంటున్న సమస్యల మీద పార్టీలో జరుగుతున్న పరిణామాల మీద ఫిర్యాధు చేస్తానన్నారు. ఉద్యమకారుల విషయంలో స్థానిక ఎమ్మెల్యేకు తప్పుడు సమాచారం ఇస్తూ ఉద్యమకారులను పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొన కుండా చేస్తున్న వారిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు, బిఆర్ఎస్ సీనియర్ నాయ కులు ఏనుగు నరసింహారెడ్డి, కొల్లోజు శ్రీనివాస్, గోపగోని నరసింహాగౌడ్, కూనూరు శంకర్‌గౌడ్, ఒర్సు వెంకటేశ్వర్లు, వెల్దుర్తి రాజు, గుంటోజు శ్రవణ్‌చారి, బింగి లింగస్వామి, పాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త)**

గర్భిణీలు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారాన్నే తీసుకోవాలని చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ బోయపల్లి వాణిశ్రీనివాస్‌గౌడ్ సూచించారు. బుధవారం మండలంలోని చిన్నకాపర్తి, వెలిమినేడు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, తల్లులు, చిన్నారులు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోకపోతే రక్తహీనత వస్తుంద న్నారు. చిరుధాన్యాలను తీసుకోవడం వలన మానసిక ఎదుగుదల, వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, పెసర్లు, వేరుశెనగలు, నువ్వులు, క్యారెట్, బీట్‌రూట్‌తో పాటు పలు ఆహార పదార్థాలు తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. పోషణ మాసం ప్రాముఖ్యతను తెలియజేస్తూ కూరగాయలు, పండ్లు, పప్పు



ధాన్యాలు, గుడ్లు వంటి వాటిలో చేసిన అలంకరణలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. చిన్నకాపర్తి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ వాణిశ్రీనివాస్‌గౌడ్ పాల్గొ ని మాట్లాడారు. గర్భిణీలు, బాలిం తలు, 3 - 6 ఏళ్లలోపు చిన్నారులు తప్పక పోషకాహారం తీసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఐసిడిఎస్ సూపర్ వైజర్ పారిజాత, ఎఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

# ఉరుమడ్లకు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ - 2023 అవార్డు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త)**

స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 జిల్లా ఉత్తమ అవార్డుకు మండలంలోని ఉరుమడ్ల గ్రామపంచాయితీ ఎంపికైంది. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి సిద్ది వీరసోమయ్య, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిలను జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్నన్, జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్, నల్ల గొండ, దేవరకొండ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, రమావత్ రవీంద్రకుమార్‌లు శాలువాతో సత్కరించి ధృవపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పల్లెలను ప్రగతి పథంలో నడిపించడంలో సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శుల పాత్ర కీలకమన్నారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధం, ఇంటింటికి మిషన్ భగీరథ నీటి సరఫరా, మెరుగైన పారిశుద్యం, మొక్కల సంరక్షణ, పన్నుల వసూలు వంటి పలు అంశాలను పరిగణనలోకి




తీసుకుని అవార్డులకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పాలకవర్గ సభ్యులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్యయాదవ్, ఎంపిడివో లాజర్, ఎంపీవో పద్మ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే తీర్చాలి

### 3వ రోజుకు చేరిన అంగన్‌వాడీ టీచర్ల సమ్మె

**నార్కట్‌పల్లి, 13 సెప్టెంబర్ (ప్రభాతవార్త)**

అంగన్‌వాడీ టీచర్లు మరియు హెల్పర్లు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె బుధవారం 3వ రోజుకు చేరుకుంది.మొదటి రెండురోజులు నకిరేకల్‌లో నిర్వహించి బుధవారం నుండి నార్కట్‌పల్లిలో ధర్నా నిర్వహించారు.ఇతర డిపార్ట్‌మెంట్లకు సంబంధించి పని ఒత్తిడిని తగ్గించి తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తీర్చాలని సిఐటియు నాయకులు చింతపల్లి బయ్యన్న డిమాండ్ చేశారు.ధర్నాలో ఆయన పాల్గొని వారికి మద్దతు తెలిపి మాట్లాడారు.2017 నుండి టిఏ, డిఏలు ఇవ్వడంలేదని, కూరగాయలు, గ్యాస్ బిల్లులు సరిపోకపోవడమే కాకుండా ఆన్‌లైన్ వర్క్ , ఇతర డిపార్ట్‌మెంట్‌ల పనుల వల్ల పని ఒత్తిడి ఎక్కువ అవుతుందని అన్నారు.అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు, ఉద్యోగ భద్రత,పెన్షన్, ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని, కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ప్రమాద భీమా సౌకర్యం, బిఎల్ఓ డ్యూటీ రద్దు, ఇంక్రిమెంట్ కల్పించడంతో పాటు ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలు పెంచాలని, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు, ఎన్‌హెచ్‌టిఎస్, ఇసిసిఇ యాప్‌లను రద్దు చేసి పోషన్ ట్రాక్ యాప్ మాత్రమే కొనసాగించాలని ఆంగన్‌వాడీ ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు.



# మూడవ రోజు కొనసాగిన అంగన్‌వాడి టీచర్ల సమ్మె

**నకిరేకల్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త) :**



అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మెకు కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ మద్దతు తెలిపి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేసి మాట్లాడారు. అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్స్ న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్ ధనమ్మ, గౌరి, లక్ష్మి, శోభారాణి, సరిత, అండాలు, లుర్దుమేరి, లలిత, జయమ్మ, అరుణ, సుమిత్ర, చంద్రమ్మ, మంగ, కవిత, విజయలక్ష్మి, నాయకులు రియాజ ఖాన్, యూసుఫ్, దేవిక, రాజశేఖర్, నక్షత్, ప్రసాద్, నాగరాజు, సతీష్ తదితరులు ఉన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును బేషరతుగా విడుదల చేయాలి

**నకిరేకల్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త) :**



టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును బేషరతుగా విడుదల చేయాలని టిడిపి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి యాతాకుల అంజయ్య డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నకిరేకల్‌లో బుధవారం మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నక్క రాంభూపేష్ ముదిరాజ్, గద్దపాటి వెంకటేశ్వర్లు, దొమ్మాటి సైదులు, అంతటి రాములు, పసుపులేటి కృష్ణారెడ్డి, నకిరేకంటి సతీష్, గాదగోని ఏడుకొండలు, నంద కుమార్, సైదులు, సునీల్, ఫజల్, గాజుల భిక్షం తదితరులు ఉన్నారు.

# జాతీయ రహదారిపై అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలి

**చిట్యాల, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త)**

మున్సిపాలిటీలోని జాతీయ రహదారిపై రోడ్డు దాటుతూ పాదచారులు, వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని అండర్‌పాస్ బ్రిడ్జిని నిర్మించా లని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక మేకల లింగయ్య భవన్‌లో సీపీఎం పట్టణ కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడారు. ఎంపి, ఎమ్మెల్యేలు నిధులు మంజూరయ్యాయని ప్రకటనలు చేశారని, సదరు ప్రకటనలు కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. ఈ నెల 14న పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమంలో చేపడు తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రుద్రారం పెద్దులు, జిట్టా సరోజ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, షీలా రాజయ్య పాల్గొన్నారు.



## ఉపాధి పనులు పారదర్శకంగా చేపట్టాలి

అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించం

అడిషనల్ డిఆర్‌డిఓ జి.శైలజ



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** ఉపాధి హామీ పనులను పారదర్శకంగా చేపట్టాలని అడిషనల్ డిఆర్‌డిఓ జి.శైలజ అన్నారు. మండలంలోని 26 గ్రామపంచాయితీల్లో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 2వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈసందర్భంగా 2020 నవంబర్ 1 నుంచి 2023 మార్చి 31 వరకు రూ.10,27,17,713 నిధులతో 682 పనుల వేతనాలు చెల్లింపు, సామాగ్రి ఖర్చులు, హరితహారంలో నాటిన మొక్కలు తదితర వివరాలను తనిఖీ బృందం సభ్యులు, అధికారులు ఈసందర్భంగా అడిషనల్ డిఆర్‌డిఓ శైలజ మాట్లాడుతూ పనుల్లో అవకతవకలను పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించిన వారికి జరిమానా విధించారు. పలు పనుల్లో కొంత తేడా రావడంతో గ్రామపంచాయితీల నుంచి రికరవీ చేస్తామని తెలిపారు. చెర్వు కుంటల నుంచి మట్టి తరలించేవారు తప్పనిసరిగా మైనింగ్ అధికారుల అనుమతులు తీసుకోవాలని సూచించారు. హరితహారం మొక్కలు ఖచ్చితంగా 85శాతం బ్రతికేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పనుల్లో అవతవకలు జరిగిన అధికారులకు వార్నింగ్, ఫెనాల్టీ, రికవరీ, షోకాజు నోటీసులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, ఎండి గౌరి, క్యాసి ఫసియుద్ధీన్, ఎపిడి రవీందర్, ఎస్ఆర్‌పి రమేష్, ఎంపిడిఓ బాలరాజరెడ్డి, ఎపిఓ రాంచంద్రనాయక్, ఈసి రాజు, ఎఫ్‌సి చంద్రయ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన ఏవో రజిని



**కోదాడ రూరల్, ప్రభాతవార్త :** మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల విక్రయ కేంద్రాలను బుధవారం మండల వ్యవసాయశాఖ అధికారిణి పాలెం రజిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 385 మెట్రిక్ టన్నుల యూరియా అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు ఆగ్రో సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉందన్నారు. రైతులందరూ వినియోగించుకోవాలన్నారు. ఎరువులు అధిక ధరలకు అమ్మినా, బిల్లులు ఇవ్వకపోయినా చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీలర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతులు, పిఏసిఎస్ సీఈవోలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డికి అవార్డు అందజేత

**ఆలేరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 జిల్లా స్థాయి అవార్డులో భాగంగా 5000 జనాభా మించిన గ్రామపంచాయితీ కేటగిరి లోను కొలనుపాక గ్రామపంచాయితీ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 అవార్డు లభించిందని, ఎంపీడీసీ జ్ఞాన ప్రకాష్ తెలిపారు. బుధవారం రోజున యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి చేతుల మీదుగా కొలనుపాక గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డికి, పంచాయితీ కార్యదర్శి చింతకింది రామకృష్ణకు అవార్డులు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఎండీ సలీం తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ సార్ అమ్మనాన్న లేని అనాథలం మాకు కూడా దళిత బంధు ఇవ్వండి

### పోస్టు కార్డుతో తమ ఆవేదనను విన్నవించుకున్న అక్కాచెల్లెళ్లు

**నాగారం 13 ప్రభాతవార్త :** దళితుల కొరకు కెసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం తమకి కేటాయించాలని వంగూరి దివ్య, వంగూరి సంధ్య అనే ఇద్దరు అక్కాచెల్లెల్లు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు బుధవారం పోస్టు కార్డు ద్వారా ఉత్తరం పంపారు. నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన వంగూరి సంధ్య(20), వంగూరి దివ్య(19) ఎస్సీ(మాదిగ) అనే ఇద్దరు అనాథ అక్కాచెల్లెల్లు 20 సంవత్సరాల లోపు వయసు వారే. ఒకరేమో ఇంటర్ పూర్తి చేసినవారు. మరొకరు డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. వాళ్లు 8 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు తల్లి వంగూరి రేణుక రొమ్ము క్యాన్సర్‌తో చనిపోయింది. దాని తరువాత కొద్ది కాలానికే తండ్రి వంగూరి కిష్టయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమయ్యాడు. ఆయన ఆలన పాలన ఈ ఇద్దరు పిల్లలే చూసుకుంటూ ఇద్దరు చదువుకుంటూ కూలీ పనులు చేస్తూనే ఇంతకాలం తండ్రిని సాదుకుంటూ వచ్చారు. నెల రోజుల క్రితం తండ్రి కూడా చనిపోయాడు. ఇలా తాము ఇంత చిన్న వయసులోనే తల్లిదండ్రులు ఇద్దరు చనిపోవడం ఆ పిల్లలను మానసికంగా కృంగదీసింది. చివరికి తండ్రి అంత్యక్రియలు కూడా సొంత ఖర్చులతో జరపలేని పేదరికంలో ఉన్న ఆ అక్కాచెల్లెల్లకు మానవత్వం ఉన్న కొంత మంది అండగా నిలిచి కొంత ఆర్థిక సహకారం అందించడంతో తండ్రి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఇప్పుడు తమకి ఎవరు లేక ఒంటరిగా మిగిలిపోయామని బోరున విలపిస్తున్నారు. తమకి ఆస్తి పాస్తులు కూడా ఏమి లేవని తమ మంచి చెడు చూసుకునే వారు కూడా ఎవరు లేకపోవడంతో అమ్మనాన్న లేని ఇద్దరు అనాథలైన ఈ అక్కాచెల్లెల్లు ఇద్దరు తమకు కెసిఆర్‌యే పెద్ద దిక్కు కావాలని తమ కాళ్లపై తాము నిలబడి బ్రతకడానికి స్వయం ఉపాధిని ఎంచుకొని తమ జీవనం కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం దళితుల ఎదుగుదల కొరకు ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని తమకు ఒక యూనిట్‌ని కేటాయించి కెసిఆర్ తమకు అండగా నిలవాలని



కోరుకుంటూ తమ బాధని పోస్టు కార్డు ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కి ఉత్తరం పంపారు. ఎంతో మందికి దళిత బంధు పథకం ద్వారా సహాయపడి వారి బతుకుల్లో మార్పులు తీసుకొచ్చిన కెసిఆర్ అమ్మనాన్న లేని తమకు కూడా దళిత బంధు పథకం ఇచ్చి అమ్మనాన్న అన్ని తానై తమ బతుకుల్లో మార్పులు తీసుకరావాలని తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కూడా స్పందించి తమ చెల్లెలాగా అనుకొని మాపై మానవత్వం చూపి మాకు అన్నలాగా ఉండాలని ఆ పిల్లలు వేడుకుంటున్నారు.

# మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయాలి



### జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రణాళికబద్ధంగా సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం నాడు జిల్లా పరిషత్‌లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయాలని ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో యూరియా కొరత ఉన్నందున దాని కొరత లేకుండా చూడాలని తెలిపారు. విద్యుత్ ట్రాన్స్‌కో విషయంలో వ్యవసాయ భూములలో వైర్లు సరిచేయాలని అవసరమైతే కొత్తపోల్స్ ఏర్పాటుచేయాలన్నారు. కొన్ని ప్రాంతాలలో రోడ్లు మరమ్మత్తులు చేయాల్సి ఉన్నందున అవి వెంటనే చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిషన్‌భగీరథ అధికారులు నీటి సమస్య లేకుండా చూడాలని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. గొర్రెల పంపిణీకి చాలా మంది ఎదురుచూస్తున్నందు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులు కోరారు. పరిశ్రమల శాఖ నుండి ఇచ్చే సబ్సిడీలను తొందరగా వచ్చేవిధంగా చూడాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగు, మొదలగు పెన్షన్‌దారులకు వారిలో అర్హులైన వారిని గుర్తించి నూతన పెన్షన్ మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో వ్యవసాయ పంటలకు ప్రత్నామ్యాయంగా ఆయిల్‌ఫామ్‌ను సాగు చేయాలని తెలిపారు. అంతేగాక మన జిల్లాల బత్తాయి మిర్చికి అత్యధిక ప్రాధాన్యత ఉన్నందున ఆ పంటలపై దృష్టి సారించాలని అందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ స్ట్రైక్‌లో ఉన్నందున అంగన్వాడీ, మాత శిశుసేవలు నిలిచిపోకుండా డిఆర్‌డిఓ, హెల్పర్స్ స్టైక్‌లో ఉన్నందున అంగన్వాడీ మాతా శిశు సేవలు నిలిచిపోకుండా డిఆర్‌డిఓ మెప్మా డిఎమ్‌హెచ్‌ఓ పంచాయతీ సెక్రటరీల చేత తాత్కాలిక సిబ్బందినికేటాయించి అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో వ్యవసాయం, విద్యుత్, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం మిషన్ భగీరథ, రోడ్లు, భవనాల శాఖ, నీటిపారుల శాఖ, పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ, విద్యాశాఖ, గురుకుల పాఠశాలలు, స్త్రీ శిశు సంక్షేమశాఖ ఉద్యానవన శాఖ, మార్కెటింగ్ పౌరసరఫరాలు, అటవీశాఖ, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖలు, ఆర్టీసి పరిశ్రమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి, చేనేత జౌళి శాఖ, జిల్లా పంచాయతీ శాఖ, దేవాదాయ శాఖ, సర్వేల్యాండ్ రికార్డ్స్, ఎక్సైజ్ తదితర శాఖలపై పలు అంశాలు చర్చకు వచ్చాయి. జిల్లా అధికారులు వివరణలు ఇవ్వడం జరిగింది. జిల్లా పరిషత్ కార్యాలయ నిర్వహణలో భాగంగా సాధారణ నిధుల నుండి 16శాతం ఖర్చు జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 33 పనులకు, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2022 23, 2023 24 సంవత్సరములకు సంబంధించి 31 మండలాలలో 4838 పనులకుగాను రూ. 173 కోట్ల 48లక్షల 31వేల 990 రూపాయలు చైర్మన్ తీర్మానాలు ప్రవేశ పెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023లో భాగంగా ఉత్తమ గ్రామపంచాయతీలుగా నిలిచిన శ్రీనివాస్ నగర్, సింగరాజుపల్లి, జక్కల వారిగూడెం, రాజాగట్టు,తుమ్మడపల్లి, వట్టిపల్లి, ఉరుమడ్ల, వాడపల్లి, అప్పాజిపేట,పోచంపల్లి, మునుగోడు, నిడమనూరు, ఏడిపల్లి, కేతేపల్లి,నాంపల్లి మొత్తం 15 గ్రామాలకు చెందిన సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి, ఎంపిడిఓ, ఎంపిఓలను శాలువా,మెమొంటో, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా స్వచ్ఛత ఈ సేవలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ రూపొందించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ చైర్మన్ శాసనసభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జిల్లా పరిషత్ సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దీక్షలో పాల్గొన్న గూడూరు నారాయణరెడ్డి

**భువనగిరి, ప్రభాతవార్త :** తొమ్మిదేండ్ల కేసిఆర్ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ నిరుద్యోగులను దగా చేసిన బీఆర్ఎస్ సర్కార్‌కు వ్యతిరేకంగా బిజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సారథ్యంలో ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన 24 గంటల నిరాహార దీక్షలో కిషన్‌రెడ్డితో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి



పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి కండువాతో సత్కరించారు.

# జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:** ఈనెల 17న తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 17న తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వేదిక, విఐపిలు అధికారులు, మీడియా ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటుచేయాలని రెవిన్యూ డివిజనల్ అధికారి,అర్బన్ తహశీల్దార్‌లకు సూచించారు. పరేడ్ మైదానంలో త్రాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా సాధించిన ప్రగతి సందేశం ప్రజలను ఉద్దేశించి చదువుటకు ఆయాశాఖలు సాధించిన ప్రగతి నివేదికలు క్రోడీకరించి జిల్లా కలెక్టర్ సందేశం రూపొందించాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిని ఆదేశించారు. రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించనున్నట్లు తెలిపారు. పరేడ్ గ్రౌండ్‌లో దేశ భక్తి ఐక్యతకు సంబంధించి స్కూల్ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓను ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,అధనపు కలెక్టర్ (రెవిన్యూ) జె.శ్రీనివాస్,ఆర్‌డిఓ రవి, డిఎస్‌పి (ఏఆర్) హనుమంతరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# దేశానికి పల్లెలు పట్టుకొమ్మలు

**-గ్రామాల సౌభాగ్యమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం**

**-ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యులురాలు సునీతా మహేందర్‌రెడ్డి**





**భువనగిరి ప్రభాతవార్త :** దేశానికి పల్లెలు పట్టుకొమ్మలని, గ్రామాల సౌభాగ్యమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యులురాలు సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన 15 గ్రామపంచాయతీల సర్పంచ్‌లను, పంచాయతీ సెక్రటరిలను బుధవారం నాడు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ విఫ్, జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ 2023 కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రకరిలకు నా అభినందనలు తెలుపుతున్నానని, ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీ బలోపేతానికి ఆర్థికంగా నిధులు అందిస్తూ ఇచ్చిన లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరిలు నెరవేరుస్తున్నామని, పట్టుదలతో గ్రామాల అభివృద్ధిని కాంక్షించి పనిచేస్తున్నారని అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తుందని, ఒకప్పుడు త్రాగేందుకు నీళ్ళకు కష్టంగా ఉండేదని, కరెంటు బిల్లులకు చాలా ఖర్చు అయ్యేదని, పంచాయతీలు భరించలేని స్థితిలో ఉండేవని, కరెంటు బిల్లులకు చాలా ఖర్చు అయ్యేదని, పంచాయతీలు భరించలేని స్థితిలో ఉండేవని, సర్పంచ్‌లకు, అధికారులకు ఇబ్బందులు కలిగేవని కానీ ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామానికి మంచినీరు అందించడం జరుగుతున్నదని, వీధి దీపాల స్థానంలో ఎల్ఈడీ బల్బులు వాడడం వలన కరెంటు బిల్లులు తగ్గుముఖం పట్టాయని అన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలని, ఢిల్లీ వెళ్ళి జాతీయ అవార్డులు తీసుకునేలా మీరందరూ పని చేయాలని కోరారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని, పిల్లల కు పౌష్టికాహారం అందాలని, మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనేది ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యులను చేయడం వలన గ్రామాలలో చాలా మార్పులు వస్తున్నా యని, ఆరోగ్యకరమైన ఫలితాలు కనపడుతున్నాయని, ప్రజల బాగస్వామ్యం ఉంటే పథకాలు విజయవంతం అవుతాయని, దేశానికి పల్లెలు పట్టుకొమ్మలని, వాటి సౌభాగ్యమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. అనంతరం ఈ నెల 15 నుండి అక్టోబర్ 2 వరకు చేపట్టే కార్యక్రమాలకు సంబంధించిన స్వచ్ఛతా హీ సేవా బ్రోచర్‌లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సీ.హెచ్.కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, ఎంపీపీ చీరశ్రీశైలం, జడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీటీసీ సభ్యులు, డీఎల్పీవోలు, ఎంపీడీవో ప్రభాకర్‌రెడ్డి, మండల అభివృద్ధి అధికారు లు, మండల పంచాయతీ అదికారులు, ఏపీవోలు, అధికారులు పాల్గొన్నారు.

# పొనుగోడుకు వరించిన రాష్ట్రస్థాయి అవార్డు



**- స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డు**

**గరిడేపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న స్వచ్ఛ సరే క్షణ్ గ్రామీణ అవార్డుకోసం చేసిన కృషి పలించింది. సూర్యాపేట జిల్లాలో పొనుగోడు గ్రామం రా ష్ట్ర స్థాయి అవార్డును దక్కించుకుంది. ఇక మిగిలివుంది జాతీయ అవార్డు మాత్రమే. జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డు కోసం జిల్లా వ్యాప్తంగా 11 గ్రామపంచాయతీలను ఎంపిక చేశారు. దీనిలో భాగాంగా ఆయా గ్రామాల్లో నిర్దేశించిన పథకాల లక్ష్యాన్ని పూర్తిచేయాల్సి ఉంది. లక్ష్య సాధనలో రాష్ట్ర స్థాయిలో జిల్లా వ్యాప్తంగా రెండు గ్రామపంచాయతీలు విజేతలుగా నిలిచాయి. మునగాల మండలంలోని గణపవరం, గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామపంచాయతీలు రాష్ట్ర స్థాయి అవార్డును గెలుచుకున్నాయి. త్వరలో జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపిక చేయడం జరుగుతుంది. గత రెండు నెలలుగా అధికారయం త్రాంగం, గ్రామ సర్పంచు జోగు సరోజనిపిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో పొనుగోడు గ్రామంలోనే తిష్టవేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేశారు. మండల ఎంపిడివో వనజ, ఏపివో సురేష్, ఎంపివో తదితర అధికారులు నిరంతరం సర్పంచు సహకారంతో లక్ష్యాలను అధిగమించేందుకు తీవ్రంగా కృషి చేశారు. ఈపథకంపై వార్త పత్రికలో పోటిలో పొనుగోడు అనే ప్రత్యేక కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే. పొనుగోడులో జరగుతున్న అభివృద్ధి పథకాలు, అధికారులు పనితీరుపై ప్రత్యేక కథనంలో పేర్కొనటం జరిగింది. నేడు ఒక పోటిలో పొనుగోడు నెగ్గి రా ష్ట్ర స్థాయి అవార్డును సొంతం చేసుకుంది. ఈ అవార్డును గురువారం రాజధానిలోని రాజే ంద్ర నగర్‌లో ప్రధానం చేయనున్నారు.


GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE PROJECT DIRECTOR, STATE SWACHH BHARAT MISSION (GRAMEEN) AND DIRECTOR, PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT, PANCHAYAT RAJ BHAVAN, URDU HALL LANE, HYDERABAD

# క్రీడా రంగం అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట



**అనంతగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** క్రీడా రంగం అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని శాంతినగర్‌లో క్రీడా ప్రాంగణాన్ని, మండల స్కూల్ గేమ్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల రూపాయల నిధులతో గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు, పట్టణాల్లో మినీ స్టేడియాలు ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. గత ప్రభుత్వాలు క్రీడా రంగాన్ని నిర్వీర్యం చేశాయని విమర్శించారు. విద్యార్థులకు క్రీడల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం స్కూల్ గేమ్స్‌ను, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహిస్తుందన్నారు. విద్యార్థుల్లో క్రీడల్లో రాణించేందుకు పాఠశాలలకు క్రీడా పరికరాలు, పైకా పథకంతో మైదానాలు, వ్యాయామం కోసం ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు, యువత క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి, ఎంపిడివో విజయ, ఎంపిటిసి అనూష, కోఆప్షన్ సభ్యులు లాల్, అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, టిఆర్ఎస్ నాయకులు అఫ్జల్, నారాయణరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు అక్బర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి




**ఆలేరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి వీరరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై కొత్త ఓటరు నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించి పారమ్ 6,7, 8 పై సమీక్షించారు. ఏవైనా అభ్యంతరాలుంటే తెలుపాలని సూచించారు. రెండవ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం ద్వారా ఈ నెల 19 వరకు మార్పులు, చేర్పులు, తొలగింపులకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని, ఓటు హక్కులేని వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చింతలపాణి శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ ఇగ్బల్, మొరిగాడి కృష్ణ, సంగి నవీన్, సీనియర్ అసిస్టెంట్ కిస్తూ తదితరులు పాల్గొన్నారు.

# మాడుల యాదిరెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** భూధాన్‌పోచంపల్లి మండల పెద్దగూడెం గ్రామంకు చెందిన ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి సోదరుడు మాడుగుల యాదిరెడ్డి హైద్రాబాద్‌లోని తన నివాసంలో మృతి చెందగా మధ్యాహ్నం తన గ్రామానికి తీసుకువచిన అక్కడ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల్లో మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, శాసనసభ సభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు.



# గర్భిణీలు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంకై పోషకాహారం తీసుకోవాలి



**మాడ్గులపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

గర్భిణీలు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతిరోజు పోషకాహారం తీసుకోవడంతో తల్లిబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ ఆగమోతుక్కూరు సెక్టార్ సూపర్‌వైజర్లు రజిని జె.నాగమణిలు అన్నారు. బుధవారం ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు మాడ్గులపల్లి మండలం అగామోతుక్కూరు సెక్టార్ పరిధిలోని చిరుమర్తి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో నిర్వహించిన పోషణమాసం కార్యక్రమంలో పాల్గొని బాలింతలకు గర్భిణీలకు అవగాహన కల్పించారు. లేనిపోని అపోహలతో రకరకాల పత్యాలు చేసి గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యం పాడుచేసుకోవద్దని, ప్రతి బాలింత తమ పిల్లలకు ముర్రుపాలు తప్పకుండా ఇవ్వాలని, రెండు సంవత్సరాల పాటు పిల్లలకు పాలు తప్పకుండా ఇవ్వాలని తద్వారా పిల్లల్లో ఇమ్యూనిటీ పెరిగి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయితీ ఉపసర్పంచ్ మోదుగు రాంరెడ్డి, అంగన్వాడీ టీచర్లు కె.నర్సమ్మ, పి.రుద్రమ్మ, ఎ.వెంకటమ్మ, సరిత, హేమలత, లలితతోపాటు ఆరోగ్యశాఖ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయిలోనే క్రీడలను ప్రోత్సహించాలి



**త్రిపురారం,13సెప్టెంబర్,ప్రభాతవార్త:**

విద్యార్థులు విద్యతోపాటు పాఠశాల స్థాయిలోనే క్రీడలపై అభిరుచిని పెంచుకోవాలని ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) మండల స్థాయి క్రీడలను స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ మండలంలోని అన్ని పాఠశాలల పరిధిలో గల విద్యార్థులకు ఈ నెల 13,14 తేదీలలో కబడ్డీ ,ఖోఖో, వాలీబాల్ తదితర క్రీడలను మండల స్థాయిలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. అంతకుముందు ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని , క్రీడల్లో పాల్గొని వారిని ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు, లావూరి వెంకన్న నాయక్, పిఈటిలు రవీందర్, శ్రీనివాస్, సైదులు, అరుణ, ఉష, తదితరులు పాల్గొన్నారు.

# కారు అద్దాలు పగలగొట్టి రూ.5లక్షల చోరీ



**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

భోజనం కోసం ఓ రెస్టారెంట్ ఎదుట నిలిపి ఉంచిన కారు అద్దాలు పగలగొట్టి రూ.5లక్షల సొత్తును ఎత్తుకెళ్లిన సంఘటన దామరచర్ల మండలకేంద్రంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం దామరచర్లకు చెందిన రియల్ ఎస్టేట్ మిత్రబృందం అజ్మీర మాలు, పడిగపాటి వెంకట్‌రెడ్డి, బి.రామారావు,కె.లక్ష్మణ్, రమేష్‌లు తమ ప్లాట్‌ను విక్రయించి బుధవారం మిర్యాలగూడ రిజిష్టర్ ఆఫీస్‌లో కొనుగోలు చేసిన వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసి డబ్బులు తీసుకొని కారులో తిరిగి ఇంటికి వెళుతూ దామరచర్ల శివారులో ఉన్న రెస్టారెంట్‌లో భోజనం చేసేందుకు లోనికి వెళ్లగానే దుండగులు కారు అద్దాలు పగలగొట్టి ఐదు లక్షల నగదు ఉన్న బ్యాగును ఎత్తుకెళ్లిపోయారు. గమనించిన రెస్టారెంట్ సిబ్బంది కేకలు వేయగా అప్పటికే దుండులు ఉడాయించారు. వెంటనే రెస్టారెంట్ వద్ద గల సిసి పుటేజ్‌లను పరిశీలించగా అదే దుండుగులు అ ప్రాంతాలోని తచ్చాడుతూ కనిపించారని, తమను అక్కడనే కనిపెడుతూ ఉన్నారని, కారులో బయలుదేరినప్పుటి నుండి అనురిస్తూ వచ్చి అతను చూసిన డబ్బులు ఎ త్తుకెళ్లిపోయారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై వాడపల్లి పోలీసుకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మామిడి రవికుమార్ తెలిపారు.

# ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలి: అర్డీఓ చెన్నయ్య



**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

రాబోయే ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి సెక్టోరియల్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మిర్యాలగూడ అర్డీఓ చెన్నయ్య అన్నారు. బుధవారం అర్డీఓ కార్యాలయంలో జరిగిన సెక్టోరియల్ అధికారుల అవగాహన కార్యక్రమంలో అర్డీఓ మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులకు ఎన్నికల బాధ్యతలపై వివరించారు. ఎన్నికలకు ముందే తన సెక్టార్ పరిధిలోని పోలీస్‌స్టేషన్లో సందర్శించి అయా పరిధిలోని గల ఎన్నికల్లో జరిగిన పలు అంశాలను సేకరించి పొందుపర్చుకోవాలన్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో ఎక్కడెక్కడ హింస్మాతక సంఘటనలు చోటు చేసుకున్నాయి,దానికి కారణమైన వ్యక్తులు, కుటుంబాల వివరాలను తెలుసుకోవడమే కాక వారి పాత్ర ఏ విధంగా ఉంటుందో అంచనాకు రావాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఎన్ని కేసులు నమోదయ్యాయి. ఎంత నగదు పట్టుబడింది, అయుధాలు ఏమన్నా స్వాధీనం చేసుకున్న పరిస్థితులు ఉన్నాయా అనే అంశాలను సెక్టోరియల్ అధికారి తెలుసుకోవాలన్నారు. మరిన్ని అంశాలపై గురువారం శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ఎన్నికలు బాధ్యతాయుతంగా నెరవేర్చేందుకు సంసిద్ధులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ ఉద్యోగులు శాంతియుతంగా అందోళన చేస్తుంటే అధికారులు, ప్రజాప్రతినిధులు భయబ్రాంతులకు గురి చేస్తున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం స్థానిక అర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ టీచర్ల కాంగ్రెస్ అధ్వర్యంలో మద్దతు తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తలకొప్పుల సైదులుమాదిగ మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు పిఎఫ్, ఈఎస్‌ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పని భారాన్ని తగ్గించాలని,



కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, s నాగలక్ష్మి, నాగలక్ష్మి, అనిత, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అరీఫ్ తదితరులు పాల్గొన్నారు.




# పేదలకు అందని ద్రాక్షలా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**వేములపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందని ద్రాక్షలా మిగిలిపోతున్నాయని సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న గృహలక్ష్మి, దళితబంధు, బిసి బంధు, మైనార్టీ బంధు తరహా పథకాలు అర్హులైన పేదలకు ఇవ్వకుండా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇవ్వడం సమంజసం కాదన్నారు. అధికార పార్టీతో పాటు ఇతర పార్టీల పేదలకు సంక్షేమ పథఖాలు ఇస్తాం. మా పార్టీలో చేరండి అంటూ పథకాల ఎర చూపడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం పూర్తిగా అధికార పార్టీకి దాసోహం అయిందని ఆరోపించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ పార్టీ పథకాలు అయ్యాయన్నారు. మండలంలో ఉన్న దళిత కుటుంబాలు ఎన్ని, వారు ఇచ్చేవి ఎన్ని అని ప్రశ్నించారు. గతంలో ఏ ప్రభుత్వం ఉన్న సంక్షేమ పథకాలు గ్రామ సభ నిర్వహించి ఎంపిక చేసేవారని, ప్రజలను మభ్యపెట్టే పథకాలే కానీ ప్రజల అవసరాలు తీర్చే పథకాలుకావన్నారు. సంక్షేమ పథకాల అమలుపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హులైన పేదలకు అందేవిధంగా చూడాలని కోరారు. ఈసమావేశంలో సిపిఎం మాడ్గులపల్లి మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, మండల నాయకులు పాల్వాయి రాంరెడ్డి, ప్రణీత్‌రెడ్డి, కోడిరెక్క వెంకన్న, రెమిడాల బిక్షం, పతాని శ్రీను, పుట్టల సైదులు, తక్కెళ్లపల్లి ఏసుబాబు, వడ్డెగాని సైదులు, మల్లిఖార్జున రావు, యాసాని లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేపలకు వెళ్లి యువకుడు మృతి

**వేములపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



చేపలవేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ చేపలవల కళ్లకు చుట్టుకోవడంతో నీట మునిగి యువకుడు మృతిచెందిన సంఘటన వేములపల్లి మండలంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ దాచేపల్లి విజయ్ కుమార్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆమనగల్లు గ్రామ పంచాయితీ పరిధిలోని రావువారిగూడెంకు చెందిన పేరబోయిన నాగరాజు(25) మంగళవారం ఉదయం సమీపంలోని ఆమనగల్లు చెర్వులో చేపలవేటకు వెళ్లాడు. సాయంత్రం అయినప్పటికీ తిరిగి ఇంటికి రాకపోవడంతో కంగారుపడిన కుటుంబ సభ్యులు నాగరాజు ఆచూకీ కోసం వెతకసాగారు. బుధవారం చెర్వు సమీపంలో నాగరాజు చెప్పులు కనిపించడంతో చెర్వులో వెతకగా చేపల వల కాళ్లకు చుట్టుకోవడంతో నాగరాజు నీటమునిగి మృతి చెంది ఉన్నాడు. మృతుని తండ్రి పేరబోయిన వెంకటేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ దాచేపల్లి విజయ్‌కుమార్ తెలిపారు.

# గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మండలం వాటర్‌ట్యాంక్‌తండా సమీపంలోని సాగర్ ఎడమకాలువ బ్రిడ్జి కింద బుధవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు రైల్వే పోర్స్ ఎఎస్‌ఐ బండి అనిల్‌కుమార్ తెలిపారు. మృతురాలి వయసు సుమారు 20 నుండి 25 సంవత్సరాలు ఉంటుందని, పసుపుపుచ్చ చుడీదార్ పైన, బ్లూ కలర్ స్కర్ట్ ధరించి ఉందని తెలిపారు. హత్య, ప్రమాదమా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతదేహాన్ని నల్లగొండ జనరల్ అసుపత్రిలో భద్రపరిచామని, అచూకీ తెలిపిన వారు నల్లగొండ రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

# విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త

విద్యార్థులు క్రీడల్లో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకుని జాతీయ స్థాయికి ఎదగాలని ఇంచార్జి ఎంపిడివో బాణాల శ్రీనివాస్, ఎంఈవో నకిరేకంటి రవి అన్నారు. బుధవారం మండలంలోని(ఎస్‌జిఎఫ్) పాఠశాలల విద్యార్థులకు మండల పరిధిలోని నాగులపాటి అన్నారం బ్రిడ్జి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు క్రీడలు నిర్వహిస్తుండగా ఈ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి ఉపయోగపడతాయని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. 14–17 సంవత్సరాల విద్యార్థినీ విద్యార్థులకు కబడ్డి, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ క్రీడల్లో తమ నైపుణ్యాన్ని, క్రీడా స్ఫూర్తిని చాటి



మండలం నుండి జిల్లాకు మంచి టీమ్‌లను తరారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల రమణ దేవయ్య, ప్రధానోపాధ్యాయులు దశరథ రామారావు, వస్రాం, అశోక్, విజయలక్ష్మి, జానకి, మాధవి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్లు ఓటు హక్కు ను వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్.**

సూర్యాపేట,సెప్టెంబర్13(ప్రభాతవార్త):

ట్రాన్స్ జెండర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యస్ .వెంకట్ రావు మాట్లాడుతూ జిల్లా లో ఉన్న ట్రాన్స్ జెండర్స్ అందరు కూడా ఓటు హక్కు ని వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు హక్కు లేని వారు నమోదు చేసుకోవాలని అలాగే భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమానహక్కులు సమాన అవకాశాలు కల్పించిందన్నారు, ట్రాన్స్ జెండర్స్ కి షెల్టర్ ఏర్పాటు చేయటం కోసం ప్రతిపాదనలు పంపిస్తామని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా లో ఉన్న ట్రాన్స్ జెండర్స్ కి గుర్తింపు కార్డులు అందించారు. ట్రాన్స్



జెండర్స్ గుర్తింపు కార్డు లేని వారు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , జడ్పి సీఈఓ సురేష్ , జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 17 వ తేదిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం

సూర్యాపేట,సెప్టెంబర్13(ప్రభాతవార్త):

హైదరాబాదు లో సెప్టెంబరు 17 వ తేదిన జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజి ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్దసంఖ్యలో బహిరంగ సభకు తరలిరావాలని అన్నారు. సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను తరలించడానికి వాహనాల ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. సూర్యాపేట నియోజకవర్గం నుండి సీనియర్ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, మాజి మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని జనసమీకరణ చేయాలని



ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరన్న నాయక్, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, అక్కినపల్లి జానయ్య, కుందమళ్ల శేఖర్, నరేందర్ నాయుడు, బంధం నాని, కరుణాకర్ రెడ్డి, షేక్ గౌస్, పిడమర్తి నాగరాజు, విష్ణు, పంతం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ప్రత్యేక విజన్‌తో పనిచేయాలి

శ్రీనివాస్‌నగర్(మిర్యాలగూడరూరల్). సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త

గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం వివిధ పథకాల కింద అందిస్తున్న నిధులను, స్థానిక వనరులను వినియోగించుకొని ప్రణాళికబద్దంగా ప్రత్యేక కార్యాచరణతో నిర్దిష్టమైన విజన్‌తో పనిచేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో బుధవారం మిర్యాలగూడ మండల శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీకి స్వచ్ఛ సర్వేక్షన్ 2023 జిల్లాస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా గుర్తించి ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, జిల్లా కలెక్టర్ అర్‌వి కర్ణన్‌ల చేతులమీదుగా సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), పంచాయతీ కార్యదర్శి అనితలతో పాటు మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మికి అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్యంతో ప్రభుత్వ



నిధులను గ్రామపంచాయతీ అభివృద్ధికి వినియోగించడంతో పాటు పల్లె ప్రగతి, ఎవెన్యూప్లాంటేషన్, ప్రకృతి వనాలు, పర్యావరణం, పచ్చదనం, పరిశుభ్రత తదితర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు అమలులో జాతీయ, రాష్ట్రస్థాయి, జిల్లా, నియోజకవర్గస్థాయిలో వివిధ అవార్డులు పొందడం అభినందనీయమన్నారు. శ్రీనివాస్‌నగర్ పంచాయతీ అభివృద్ధి స్ఫూర్తితో ప్రజాప్రతినిధులు అంకితభావంతో పనిచేసి గ్రామీణ అభివృద్ధికి బాటలు వేయాలన్నారు.

## ఆలేరు రెవెన్యూ డివిజన్‌ను సాధిద్దాం

ఆలేరు, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త):

ఆలేరు రెవెన్యూ డివిజన్‌ను సాధించుకుందామని, అసెంబ్లీని కాపాడుకుందాం అని ఆలేరు రెవెన్యూ డివిజన్ పోరాట సాధన కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం అన్నారు. బుధవారం రోజున వైఎస్ఎన్ గార్డెన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంలో వుండే ప్రభుత్వ కార్యాలయాలు ఒక దాని తరువాత ఒక యాదగిరి గుట్టకు తరలిపోతున్నాయి. గతంలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, సీఐ కార్యాలయం, ఆర్‌బి ఆఫీస్, ఆలేరులో ఏర్పాటు కావాల్సి ఉన్న మెడికల్ కాలేజీ 100 పడకల హాస్పిటల్ కూడా యాదగిరిగుట్టకు తరలిపోవడం వలన భవిష్యత్తులో జరిగే నియోజకవర్గాల పునరిభజనలో ఆలేరు అసెంబ్లీ కోల్పోయే ప్రమాదం ఉందని చెప్పారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో



నిర్వహించే ఉద్యమ కార్యక్రమంలో అన్ని రంగాల ప్రజలు పాల్గొని మద్దతు తెలపాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే జటీపీటీసీ ఫ్లోర్ లీడర్ కుడుదల నగేష్, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, చెక్క వెంకటేష్, కళ్లెపు ఆదవయ్య, బడుగు జహంగీర్, తుంగ కుమార్, ఎండీ కుర్షిద్, రవి తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగుతాం

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ పోరాట యోధులు అడుగు జాడల్లో నడుస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. దూపహాడ్, లింగాల గ్రామాల్లో తెలంగాణ సాయుధ పోరాట యోధులు, అమరవీరులకు నివాళులర్పించి ఆయన మాట్లాడారు. భూమి, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం అనాడు దొరలు, జాగీర్దార్లకు వ్యతిరేకంగా పోరాడి నేలకొరిగినటువంటి అమరవీరులను స్మరించుకుంటూ అమరవీరుల ఆశయాలను సాధించడం కోసం నేటి తరం ముందుకు రావాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించబడాలంటే అది ఎర్ర జెండా వల్లనే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, వీరబోయిన రవి, గుంజా వెంకటేశ్వర్లు, రణపంగ బుచ్చిరాములు, సాలయ్య, ముత్తయ్య, మధు, అనిల్, సుమీల తదితరులు పాల్గొన్నారు.

## చెవిలో పూలతో నిరసన తెలిపిన అంగన్‌వాడీలు

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త



అంగన్‌వాడీ సిబ్బంది తమ సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మెకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రణపంగ కృష్ణ పూర్తి మద్దతు తెలిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలచే వెట్టి చాకిరీ చేయించుకుంటుందని అన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం అందించి వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీల సంఘం అధ్యక్షురాలు బొలిశెట్టి భాస్కరమ్మ, అంగన్‌వాడీలు మంజుల, జానీబేగం, లలిత, వసంత, లీలమ్మ, బుజ్జమ్మ, ఉమా, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## 3తులాల బంగారు గొలుసు లాక్కెళ్లిన దుండగులు

మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం లక్ష్మిపురంలో బుధవారం ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి కాకునూరి ముత్యాలమ్మ అనే 72 ఏళ్ల వృద్దురాలి మెడలో నుండి 3తులాల బంగారం గొలుసు లాక్కొని పరయ్యారని మిర్యాలగూడ డిఎస్‌పి పి.వెంకటగిరి తెలిపారు. దొంగతనం విషయాన్ని అమె తన కుమారుడికి



అలస్యంగా తెలపగా పోలీసులకు సమాచారం ఇచ్చారు. డిఎస్‌పి గ్రామానికి చేరుకొని బాధితురాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ నర్సింహులు తెలిపారు. దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టామని, అందుబాటులో ఉన్న సిసి కెమెరాల పుటేజ్ పరిశీలిస్తున్నామని తెలిపారు.

# అంగన్‌వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**-ప్రమాద భీమా సౌకర్యం రూ.5లక్షలు కల్పించాలి**



*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐసీడీఎస్ సంస్థలో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్‌లు అండ్ హెల్పర్‌ల సమస్యలు పరిష్కరించడంలో పూర్తి విఫలమైందని, వారు ప్రభుత్వం ముందు పెట్టినటువంటి సమ్మె డిమాండ్స్ న్యాయమైనవని తక్షణమే అంగన్‌వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి రూ.5లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లూరి ఆంజనేయులు, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్నలు డిమాండ్ చేశారు. బుధవారం యాదగిరిగుట్ట మండల సెంటర్‌లో అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె మూడువ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం నుండి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి పాదాల వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి మా సమస్యలు పరిష్కరించాలని మానవ హారం నిర్వహించి ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొల్లూరు ఆంజనేయులు బూరుగు స్వప్న సంయుక్తంగా మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరంతా మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారని అయినా వీరికి కనీసం వేతనం పెన్షన్, ఎస్ఐపీఎఫ్ ఉద్యోగ భద్రత వద్ద సౌకర్యాలు లేవని పనిభారంతో సతమతమవుతున్న వీరికి కనీసం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో పాల్గొన్న వారిలో అంగన్‌వాడీ ఉద్యోగులు అంకం శోభ, కుసుమ కళ్యాణి, గుడ్ల సునీత, గడ్డం పాపమ్మ, రాంపల్లి వరలక్ష్మి, రమాదేవి, శోభారాణి సరిత, విజయలక్ష్మి, సునీత, సువర్ణ, సత్యలక్ష్మి, శోభ, మంగ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికల ప్రభంజనం



*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

నల్లగొండ జిల్లా సహాకార కేంద్ర బ్యాంకు చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామం నుండి కాంగ్రెస్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎం.డీ.చోటు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.డీ.యాకూబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుష్పాక శంకర్, మాజీ వార్డు సభ్యులు కొండపల్లి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్మూ పర్వతాలు, సీపీయం నాయకులతో పాటు 200ల మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కేసిఆర్ ప్రకటించిన 20 రోజుల్లో దాదాపు 2600ల మంది కొత్తగా పార్టీలో చేరారని, అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో టీఆర్ఎస్ చేరికల ప్రభంజనం నడుస్తుందని మహేందర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది రవీందర్‌గౌడ్, ఆలయ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కసాగు శ్రీనివాస్, టీఆర్ఎస్ మండల సెక్రటరి జనరల్ గవ్వల రామస్వామి టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మచ్చ ముత్యాలు, రైతు బంధు అధ్యక్షులు సీసా రమేష్‌గౌడ్, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మచ్చల లక్ష్మీనారాయణగౌడ్, ఉపసర్పంచ్ కందుల మల్లేష్, మాజీ వైస్ ఎంపీపీ పట్టుపల్లి రాజు, గ్రామ మాజీ అధ్యక్షులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యూటీ ఇవ్వాలి



*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగులకు మూడవ రోజు సమ్మె సందర్భంగా పోతరాజు జహంగీర్ సంఘీభావం తెలిపి, మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు ఇచ్చి తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ అమలు చేయాలని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌కు గ్రాట్యుటీ అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుని బేఖారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అంగన్వాడీలకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల కన్వీనర్ తోటి వెంకటేశం, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జ్యోతి శ్యామల, పి.సునీత, స్వరూప, కే.సుజిత, లావణ్య, రజిని, భాగ్య, జ్ఞానేశ్వరి, పరమేశ్వరి, బాలమణి, రమ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 జిల్లా పురస్కారాన్ని అందుకున్న సర్పంచ్ నగేష్




*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

గ్రామపంచాయతీల అభివృద్ధి పనులు పారిశుద్ధ్యం పని తీరపై నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ -2023 జాతీయ సర్వేలో యాదాద్రి భువనగిరి జిల్లాలో 15 గ్రామాలను ఉత్తమ గ్రామపంచాయతీలు ఎంపిక కాగా అందులో ఆత్మకూరు మండల కేంద్రం ఆత్మకూరు గ్రామపంచాయతీ ఎంపికైంది. దీంతో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి , కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, ఆర్‌డీవో నాగిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, డీఎల్పీవో యాదగిరి, డీపీవో సునంద, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలంగౌడ్, ఎంపీడీవో యాదగిరి, సునంద, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, ఎంపీడీవో యాదగిరి, ఎంపీవో పద్మావతి చేతులమీదుగా ఆత్మకూరు గ్రామసర్పంచ్ జెన్నాయికోడె నగేష్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్‌లు పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సర్పంచ్ నగేష్‌కు సహకరించిన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న రేణికుంట సర్పంచ్ బూరుగు భాగ్యమ నర్సిరెడ్డి

*రాజాపేట ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2023 జిల్లా స్థాయి సన్మాన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రాజాపేట మండలం రేణికుంట గ్రామానికి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ విభాగంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ కృష్ణారెడ్డిలు రేణికుంట గ్రామసర్పంచ్ బూర్గు భాగ్యమ నర్సి రెడ్డిని శాలువాతో సన్మానించి పంచాయతీ కార్యదర్శి బిర్రు పవన్‌కుమార్‌కి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ, డిఆర్డిఓ పిడి, డిపిఓ, రాజాపేట ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్‌రావు, ఎంపీఓ దినకర్, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎంపీపీ, జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచులు, ఎంపీడీఓలు, ఎంపీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# యాదాద్రి భువనగిరి




## ఉచిత పశు వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*



ఉచిత పశువైద్యశిభిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గుడిపాటి శ్రీవాణి అమరసింహారెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వేలుపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ, జిల్లా లైవ్ స్టాక్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇట్టి పశువైద్యశిభిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని పశువులకు ఉచిత వైద్యంతో పాటు మందులు కూడా ఉచితంఆ అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డా.జనార్ధన్, డీఎల్‌డీఏ సూపర్‌వైజర్ భానుచందర్, పశువైద్యసిబ్బంది రాఘవేందర్, సంషద్దీన్, శేఖర్, గోపాలమిత్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఉచిత వ్యాధి నివారణ టీకాలు పంపిణీ

*గుండాల, ప్రభాతవార్త :*



మండలంలోని రామారం గ్రామంలో పశు వైద్య, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో సుమారు 255 పశువులకు ఉచితంగా గాలికుంటు, ముద్దచర్మ వ్యాధి టీకాలతో పాటు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బబ్బూరి గాయత్రి సుధాకర్, ఎంపీటీసీ పొన్నగాని మహేష్‌లు మాట్లాడుతూ .. పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు సకాలంలో పశువులకు వ్యాధి నివారణ టీకాలు ఇప్పించుకోవాలని కోరారు. పశువులు కలిగి ఉన్న ప్రతీ ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డా.ప్రత్యూష, వీ.ఏ.ప్రవీణ్, హెరిటేజ్ పాల సంఘం చైర్మన్ అండెం రాంరెడ్డి, గోపాల మిత్రలు గోవింద్, కిష్టయ్య, నరేష్, రైతులు పాల్గొన్నారు.

## కాలేశ్వరం, దేవాదుల ప్రాజెక్టు, యాదగిరిగుట్ట అభివృద్ధి పనులపై సమీక్ష

*భువనగిరి, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లాలో గల టీఎస్11 సీ కాళేశ్వరం ప్రాజెక్టు, దేవాదుల ప్రాజెక్టు, యాదగిరిగుట్ట డెవెలప్‌మెంట్ పనులకు సంబంధించిన భూ సేకరణ గురించి జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఏ.భాస్కరరావు కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా చివరి సమీక్షా సమావేశంలో ఇచ్చిన ఆదేశాల అమలు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూమి నష్ట పరిహారం పంపిణీ వేగవంతం చేయాలని, భూ సేకరణ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా నృసింహాసాగర్ రిజర్వాయర్ నిర్మాణంలో మునిగిపోతున్న తిమ్మాపూర్ గ్రామానికి కంటానికి సంబంధించిన అవార్డును ఆమోదించుటకు నిర్ణయించారు. లప్పనాయక్ తండా గ్రామ కంఘం ఇళ్ళకు నష్టపరిహారాన్ని త్వరలో పంపిణీ చేయాలని నిర్ణయించారు. చోగ్ల నాయక్ తండాలకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ఇళ్ళ సర్వే చేయాలని నిర్ణయించారు. రివ్యూ మీటింగ్‌లో ప్యాకేజీ -14,15, 16 యొక్క కెనాల్స్ భూ సేకరణ కూడా వేగవంతం చేయాలని ఎస్‌డీసీ ఆదేశించారు. సమీక్ష సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు అమరేందర్, జగన్నాథరావు ప్రాజెక్టు ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ ఇరిగేషన్, ఎస్‌డీసీ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## సీపీఎంఎల్ న్యూ డెమోక్రసీ, ఐటీయుసీ డిమాండ్




ఆలేరు, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త):
ఆలేరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీపీఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల భిక్షపతి భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు పట్టణంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద శానిటేషన్ కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కాంట్రాక్టర్ గత ఐదు నెలల కాలంగా కార్మికుల వేతనాలు చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కాంట్రాక్ట్ ప్రకారం చెల్లించాల్సిన వేతనాలకు బదులు కోత విధిస్తూ తక్కువ వేతనాలను చెల్లిస్తున్నారని ఆరోపించారు. కావున కాంట్రాక్టర్ కార్మికులకు వేతనాలను వెంటనే చెల్లించాలని గత కొంతకాలంగా కోత విధిస్తున్న వేతనాలను తిరిగి కార్మికులకు చెల్లించాలని శానిటేషన్ వస్తువులను అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృత పరుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శి మొర్గోడు సిద్దేశ్వర్ ఎలగందుల సిద్దులు వడ్లకొండ నాగరాజ్, కుర్ర సర్వన్ శానిటేషన్ కార్మికులు రాము రవి, తదితరులు పాల్గొన్నారు.

# ధరలు తగ్గించకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గద్దె దింపడం ఖాయం



మోతె, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త):
ఎన్నికలు వచ్చినప్పుడు ఎన్నికల స్టంట్లు వేయకుండా పెరుగుతున్న ధరలు తగ్గించకపోతే ప్రజలే కేసీఆర్, మోడీను దింపడం ఖాయం అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని రావిపహాడ్, భిక్యా తండా గ్రామాల్లో నిర్వహించిన గ్రామశాఖ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రోజు రోజుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గోరంత తగ్గించి ఎన్నికల సమయంలో ప్రజల్ని మోసం చేయాలని ప్రయత్నం నడుస్తుంది అని ఆరోపించారు. దేశాన్ని తాకట్టు పెట్టే పనిలో మోడీ ప్రభుత్వం వుందని, దేశంలోని అన్ని ప్రభుత్వ సంస్థలను అమ్మి దేశభక్తి చెప్పడం దొంగే దొంగా అన్నట్లు అని ఆరోపించారు. ఇప్పటికైనా దేశ ప్రజలు బీజేపీ పరిపాలనలో జరుగుతున్న దురాతాలను అర్థం చేసుకొని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని భారతదేశాన్ని లౌకిక సెక్యులర్ దేశంగా కాపాడుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, సీపీఎం మండల కమిటీ సభ్యులు సోమగాని మల్లయ్య, బానోతు లచ్చి రామ్‌నాయక్, రావిపహాడ్ గ్రామకార్యదర్శి కుంచం గోపయ్య, బిక్క తండా గ్రామ కార్యదర్శి బానోతు కిషన్‌నాయక్, నాయకులు వెలుగు మధు చెగువేరా, బాపనపల్లి నాగయ్య, బానోత్ చంద్రునాయక్, ములకలపల్లి మల్సూర్, కుంచం రాములు, ఎర్రబోయిన మల్సూర్, బానోత్ శంకర్‌నాయక్, నాగయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రాజెక్టు ఆఫీసు ముట్టడి



రాజాపేట ప్రభాతవార్త:
సమ్మె ప్రణాళికలో భాగంగా 14వ తేదీన ప్రాజెక్టు ఆఫీసు ముట్టడి, 15వ తేదీన ఎమ్మెల్యే ఇంటి ముట్టడి, 16వ తేదీన కలెక్టర్ ఆఫీస్ ముట్టడి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రణాళిక తయారు చేసుకోవడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు బూరుగు స్వప్న స్పష్టం చేశారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద సమ్మె మూడో రోజు కొనసాగిన సందర్భంగా ఆమె పాల్గొని, మాట్లాడుతూ.. బ్రతుకుల కోసము వేతనం పెంచమని కోరగా చావుమని చావు ఖర్చులకు రూ. 20వేలు ఇస్తామని ప్రకటించారు ఇది ఎక్కడి న్యాయమన్నారు. ఈ ప్రకటనను ఖండిస్తూ సమ్మెలో భాగంగా చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని, డిమాండ్లన్నీ కూడా అమలు చేయాలని కోరారు. సమ్మెలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ఉదయం నుంచి సాయంత్రం వరకు సమ్మెను కొనసాగించారు.

# ఆత్మవిశ్వాసమే ఆయుధంగా పనిచేయాలి: మంత్రి జగదీష్‌రెడ్డి



ప్రభాతవార్త, సూర్యాపేట
కార్యకర్తలే పార్టీకి బలమని, ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని, ఆత్మవిశ్వాసమే ఆయుధంగా కార్యకర్తలు పనిచేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. పట్టణంలో బుధవారం రాత్రి సూర్యాపేట రూరల్, చివ్వెంల మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ, బూత్ ఇంచార్జిల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల దృష్ట్యా ఆయా బూత్‌లలో ఇంచార్జిలు చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. పార్టీలకతీతంగా చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీకి బలమన్నారు. 75 ఏళ్ల కాలంలో ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలు నూటికి నూరు శాతం అమలు చేసిన పార్టీ బిఆర్ఎస్ అన్నారు. ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశామన్నారు. ప్రజల మనోభావాలే పార్టీకి శిరోధార్యమన్నారు. ఎన్నికలు వస్తుండడంతో తెలంగాణ ద్రోహులంతా ఏకమవుతున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నర్సింహారెడ్డి, ఎంపిపి రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ భిక్షం, సంజీవనాయక్, జీవన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌నాయుడు, సంతోష్‌రెడ్డి, కవిత, అనంతరెడ్డి, కిరణ్ యాదవ్, సత్యనారాయణరెడ్డి, నర్సింహారావు, సైదులు, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ స్వచ్ఛత లీగ్ పోస్టర్ ఆవిష్కరణ

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త)
ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 కార్య క్రమంలో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 15నుండి అక్టోబర్ 2 వరకు పారిశుధ్యంపై తడి పొడి చెత్తను వేరు చేయడంపై, హోం కంపోస్ట్ తయారీపై పట్టణంలోగల విద్యాసంస్థలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పట్టణం నుంచి వాలంటీర్స్‌గా రిజిస్టర్ కాబడిన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలు కావాలన్నారు. అనంతరం క్లీనింగ్ కార్యక్రమాలు నిర్వహించటంలో భాగంగా స్వచ్ఛత లీగ్ 2.0 పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, మేనేజర్ యాకూబ్‌పాషా, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ రాజశేఖర్, అకౌంటెంట్ హమీద్, సీనియర్ అసిస్టెంట్ రంగారావు, సిబ్బంది పాల్గొన్నారు.






# ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్లకు అవకాశం

నాగారం 13 ప్రభాతవార్త
నాగారం మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ మరియు 6,7,8,9 తరగతుల యందు మిగిలి ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కలదని బుధవారం ప్రిన్సిపాల్ కుంట రమేష్ పత్రిక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 15 వరకు స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయని అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మావతి

మోతె, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త):
కోదాడ మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఉత్తమ్ పద్మావతి బుధవారం మోతె మండలంలోని సిరికొండ గ్రామంలో ఇటీవలే స్వర్గస్తులైన కొడిసె వెంకన్న కుటుంబ సభ్యులను, అనంతుల కోటయ్య కుటుంబ సభ్యులను, హుస్సేనబాద గ్రామంలో రెబ్బ ఆదిలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, రాష్ట్ర కిసాన్‌సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, నందిగామ కృష్ణారెడ్డి, సైదులు, ఆంద్రరెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు కావాలి

ఆలేరు, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త):



18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి వీరరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై కొత్త ఓటరు నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించి ఫారమ్ 6,7, 8 పై సమీక్షించారు. ఏవైనా అభ్యంతరాలుంటే తెలుపాలని సూచించారు. రెండవ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం ద్వారా ఈ నెల 19 వరకు మార్పులు, చేర్పులు, తొలగింపులకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని, ఓటు హక్కులేని వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చింతలపాణి శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ ఇగ్బల్, మొరిగాడి కృష్ణ, సంగి నవీన్, సీనియర్ అసిస్టెంట్ కిస్తూ తదితరులు పాల్గొన్నారు.

# 75వ వార్షికోత్సవం జయప్రదం చేయండి

మోటకొండూర్ ప్రభాతవార్త:
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 75వ వార్షికోత్సవం సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు బుధవారం మోటకొండూర్ మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట 75వ వార్షికోత్సవం సందర్భంగా రెడ్డి గంటి శేషయ్య స్తూపంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల పరిధిలోని కాటపల్లి, చాడ, ముత్తిరెడ్డిగూడెం గ్రామాలలోని అమరవీరుల స్తూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం, సిపిఐ సీనియర్ నాయకులు రేగు సిద్ధయ్య, మండల సహాయ కార్యదర్శి ముసుకు పెంటారెడ్డి, ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు పశువుల నరసింహా, బోల శీను, పల్ల వెంకన్న, మంచాల రాధమ్మ, దర్శన్, మండల కౌన్సిల్ సభ్యులు పిట్టల కర్ణాకర్, జీవకలపల్లి పాండు, బీరకాయల మల్లేష్, సూర్యనారాయణ, గంగాధర్, రాజయ్య, ముసుగు మల్లారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులే సాయుధ పోరాట వారసులు

తిరుమలగిరి 13 ప్రభాతవార్త

వీర తెలంగాణ సాయుధ పోరాట రైతాంగానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని 4 వేల మంది ప్రాణాలు అర్పించిన త్యాగ చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సాయుధ పోరాటాల వారోత్సవాలలో భాగంగా సాయుధ పోరాట అమరవీరులను స్మరించుకొని సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం నీ బాంచన్ కాల్మొక్కుత దొర అన్న మట్టి మనుషుల చేత ఆయుధాలు పట్టించి జమిందారీ జాగిరి నిజాం ప్రభువుల దోపిడికి వ్యతిరేకంగా పేదల దళిత గిరిజనుల సబ్బండ వర్గాలు పోరాగి పది లక్షల ఎకరాల భూమి పంచి 3 వేల గ్రామాలల్లో గ్రామ రాజ్యాన్ని ఏర్పాటు చేసిన ఘనత కమ్యూనిస్టులదేనని అన్నారు. సాయుధ పోరాటాలతో సంబంధం లేని చరిత్ర హీనులు బిజెపి సాయుధ పోరాటానికి మతం రంగు పులిమి ముస్లీం హిందువులకు మధ్య చిచ్చు పెడుతుందన్నారు. నిజాం ప్రభువు రజాకార్లకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో బందగి సోయబుల్ ఖాన్, మగ్దుం మొహినోద్దీన్ లాంటి ఎంతోమంది ముస్లీం సోదరులు పోరాడి అమరులయ్యారని తెలిపారు. గోల్కొండ కింద నీ గోరి కడతాం నైజాం సర్కారోడా అని కమ్యూనిస్టులు గర్జిస్తే నైజాం ప్రభువును కీర్తించిన వారు సాయుధ పోరాటానికి వారసులు ఏలా అవుతారని వారు ప్రశ్నించారు. బిజెపి, బిఆర్ఎస్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సాయుధ పోరాటాల స్ఫూర్తితో తిప్పికొట్టాలని పేర్కొన్నారు. అమరవీరుల స్థూపాల వద్ద జెండాలు ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఉప్పలయ్య, కడారి లింగయ్య, కడెం లింగయ్య, లక్ష్మి, అబ్రహం, సోమయ్య, రాములు, వెంకటయ్య, సోమయ్య, బిక్షమచారి, రాజ్‌కుమార్, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.



సిపిఐ ఆధ్వర్యంలో : తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో అమరుడు కామ్రేడ్ కొండ వెంకటయ్య స్థూపం వద్ద సాయుధ పోరాటాల యోధుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లంల యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం మొదలై 75 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికి ప్రతి సంవత్సరం 11 నుంచి 17 వరకు వారోత్సవాలు కమ్యూనిస్టు పార్టీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆనాటి మహనీయుల చరిత్రను పాఠ్య పుస్తకాల్లో ముద్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజాలు, శ్రీకాంత్, ఎక్బాల్, వెంకన్న, సత్తయ్య, ఫయాజ్, కొమురయ్య, ఉప్పలయ్య, మల్లయ్య, రామచొక్కం, గట్టయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.




## కెసిఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

తిరుమలగిరి 13 ప్రభాతవార్త



రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని భాజపా జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి అన్నారు. బుధవారం శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో నేడు జరిగే బిజెపి బూత్ లెవల్ కార్యకర్తల సమావేశం సభా స్థలాన్ని పరిశీలించి అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరాచక పాలన నడుస్తుందని ప్రజాపస్వామ్య స్ఫూర్తి దెబ్బతింటుందన్నారు. సూర్యాపేట జిల్లాలో నాలుగు అసెంబ్లీ స్థానాల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయమన్నారు. కాషాయం జెండా జిల్లాలో ఎగురుతుందని 14న తిరుమలగిరి మండల కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ ఛైర్మెన్ ఈటల రాజేందర్, మాజీ ఎంపిలు జితేందర్‌రెడ్డి, బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యాక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, కపిలవాయి దిలీప్‌కుమార్‌తో పాటు ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య, యశ్వంత్, వీరబాబు, విజయ్, మస్తాన్‌రెడ్డి, దీనదయాళ్, యాదగిరి, బంగారు స్వామి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను నివారించాలని ర్యాలీ

తిరుమలగిరి 13 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు ప్లాస్టిక్‌ను వాడడం నివారించాలని శ్రీపోతన గోశాల ఆధ్వర్యంలో తిరుమలగిరి మండలంలోని వెలిశాల ఉన్నత పాఠశాల విద్యార్థులతో బుధవారం ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ ఆదేశానుసారంవిద్యార్థులు తల్లిదండ్రులకు ప్లాస్టిక్ వాడడం వలన వాతావరణ కాలుష్యం దెబ్బతింటుందని చెప్పాలన్నారు. ప్లాస్టిక్ వాడేసి పడేసిన తర్వాత భూమిలో కరిగిపోకుండా ఉండి భూసారాన్ని దెబ్బ తీస్తుందని ప్లాస్టిక్ వాడకానికి బదులు గోనె సంచులు వాడాలని, కూరగాయలకు, టిఫిన్లకు ఏలాంటి చిన్న అవసరమున్న ప్లాస్టిక్ అధికంగా వాడి వాతావరణ కాలుష్యం చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంట్లో నుండి ఏ సరుకు తీసుకోవడానికి బయటకు వెళ్లిన గోనె సంచులు తీసుకోని వెళ్లి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముందుగా వెలిశాల జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రావన్‌కుమార్, ఉపాధ్యాయులను వారు సన్మానించారు. ఈ కార్యక్రమానికి సహకరించినందుకు గోశాల అధ్యక్షులు దేవేందర్‌నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రావన్‌కుమార్, దస్తగిరి, మల్లయ్య, సంతోష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి 13 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపాల్టీ చైర్మెన్ పోతరాజు రజిని రాజశేఖర్ అన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని ప్రజలందరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమణరెడ్డి, ఎంపిడిఓ ఉమేష్‌చారి,డాక్టర్ వందన, సిహెచ్ఓ బిచ్చునాయక్, కౌన్సిలర్ రేణుక, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, పల్లె దవాఖానా డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## టెట్ పరీక్ష రాసే వారికి బస్సు సౌకర్యం

తిరుమలగిరి 13 ప్రభాతవార్త

టెట్ పరీక్ష రాసే వారికి టిఎస్ ఆర్టీసి సూర్యాపేట డిపో వారు తిరుమలగిరి నుండి సూర్యాపేట కోదాడ వరకు 15వ తేది శుక్రవారం ఉదయం 5 గంటలకు బస్సు సౌకర్యం కలదని ఇట్టి అవకాశాన్ని టెట్ పరీక్ష రాసే వారు వినియోగించుకోవాలని తిరుమలగిరి పాయింట్ కంట్రోలర్ అనంతుల శ్రీనివాస్ తెలిపారు. టెట్ పరీక్ష రాసే వారు తిరుమలగిరి పరిసర ప్రాంతాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

నాగారం 13 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అరాచకాలను వ్యతిరేకిస్తూ విసుగు చెంది మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువకులు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దళిత బంధు పథకం తీసుకువచ్చి అర్హులైన దళితులకు ఇవ్వకుండా పార్టీకి చెందిన ముఖ్య నాయకులు ఇవ్వడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఆ పార్టీకి రాజీనామా రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఒక్క దళిత బంధు పథకంతో ఆగకుండా బిక్కేరును ఇసుక బకాసురులు మింగేస్తున్నారని సూచించారు. ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుతో బుద్ది చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కమటం రాకేష్, దొంతమల్ల బాలాజీ, వేర్పుల మహేష్, మామిడి చెన్నయ్య, మామిడి వెంకటేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకటబిక్షం, నాగయ్య, శ్రీనివాస్, వెంకన్న, రవిందర్, శ్రీను, దుర్గయ్య, నాగయ్య, సోమయ్య, వెంకన్న, గణేష్, లక్ష్మణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వారందరికి దళిత బంధు వర్తింపజేయాలి

నూతనకల్ 13 ప్రభాతవార్త

బిఆర్ఎస్ నాయకులు ఎంపిక కాకుండా అర్హులైన వారందరికి దళిత బంధు ఇవ్వాలని మండల పరిధిలోని పెదనెమిల, తాళ్ల సింగారం గ్రామానికి చెందిన దళితులు బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ధర్నా నిర్వహించి అనంతరం ఎంపిడిఓ ఇందిరాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెదనెమిల గ్రామానికి దళిత బంధు పథకంలో భాగంగా 11 యూనిట్లు మంజూరు కాగా బిఆర్ఎస్ నాయకులు ఒక సామాజిక వర్గానికి 9 యూనిట్లు కేటాయించగా మరో రెండు ఇతర సామాజిక వర్గాలకు కేటాయించడం పట్ల కుల వివక్షత నిరూపించారని అన్నారు. గ్రామంలో మాదిగ, మాల సామాజిక వర్గం కుటుంబాలు సమానంగా ఉన్నప్పటికి కుల వివక్షత పాటించారని వెంటనే ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి వివక్షతను వీడి అర్హత గల వారికి దళిత బంధును లబ్దిదారులకు చేకూర్చాలని డిమాండ్ చేశారు. తాళ్ల సింగారం గ్రామానికి చెందిన దళితులు బిఆర్ఎస్ నాయకులకే కాకుండా అర్హత కలిగిన నిరుపేద బిఆర్ఎస్ నాయకులకు దళిత బంధు ఇవ్వాలని కోరుతూ గ్రామ దళితులు ఎంపిడిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దనెమిలా, తాళ్ల సింగారం గ్రామానికి చెందిన దళితులు వినయ్, సందీప్, రాంబాబు, మహేష్, వరుణ్, దిలీప్, సురేష్, అమర్, కమలాకర్, సైదులు, సుధాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ గ్రామపంచాయితీలుగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డుల అందజేత

మర్రిగూడ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

ఉత్తమ గ్రామపంచాయితీలుగా మండలంలోని వట్టిపల్లి, తమ్మడపల్లి గ్రామపంచాయితీలకు జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ బుధవారం అవార్డులు అందజేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ - 2023లో జిల్లా ఉత్తమ గ్రామ పంచాయితీలుగా ఎంపికయ్యాయి. వట్టిపల్లి గ్రామ సర ్పంచ్ కల్లు స్వాతి నవీన్‌రెడ్డి, కార్యదర్శి అక్షిత, తమ్మడపల్లి సర్పంచ్ కొట్టం మాధవి రమేష్ యాదవ్, కార్యదర్శి శిరీషలకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేసి శాలు వాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నల్లగొండ, దేవరకొండ, నకకిరేకల్ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, రమావత్ రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య, మర్రిగూడ ఎంపిపి మెందు మోహన్‌రెడ్డి, ఎంపిడివో వెంకటేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**రాష్ట్ర స్థాయి అవార్డు అందుకోనున్న వట్టిపల్లి గ్రామపంచాయితీ:**

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ - 2023లో భాగంగా మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామపంచాయితీ రాష్ట్ర ఉత్తమ అవార్డుకు ఎంపికైనట్లు ఎంపిడివో వెంకటేశ్వరరావు ప్రభాతవార్తకు తెలిపారు. నేడు హైద్రాబాద్‌లో రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా గ్రామసర్పంచ్ కల్లు స్వాతి నవీన్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి అక్షితలు ఈ అవార్డును అందుకుంటారని తెలిపారు.







## కిందిస్థాయి అధికారులను పంపిస్తే సహించం

- ప్రజా ప్రతినిధులకు అధికారులు అందుబాటులో ఉండాలి
- సర్వసభ్య సమావేశంలో జడ్‌పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి

నల్లగొండటౌన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

సర్వసభ్య సమావేశానికి జిల్లా అధికారులు హాజరుకాకుండా కిందిస్థాయి సిబ్బందిని పంపిస్తే సహించేది లేదని జిల్లాపరిషత్ చైర్మన్ బండా నరేందం ెరెడి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జడ్‌పి సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాటా ్లడారు. అంగవైకల్యం ఉన్న వారికి సర్టిఫికెట్ రావడం లేదన్నారు. మునుగోడు జడ్‌పిటిసి స్వరూపరాణి మాట్లాడుతూ గత సంవత్సరం గురుకులాల ఆర్‌సిఓల మీద కమిటి ఏర్పాటు చేసి మూడు రోజులు రివ్యూ చేశామని, అందులో బిసి, ఎస్‌సిలలో కొన్ని తేడాలున్నాయని, వీరిన వార్నింగ్ చేసి గౌరవ చైర్మన్‌తో చర్చించి మద్యలో ఏర్పడిన ఖాళీలను హైద్రాబాద్ నుంచి వచ్చిన జాబితా కాకుండా జిల్లా కలెక్టర్ ద్వారా సూచించిన వారికి ఇవ్వాలని కోరారు. జిల్లా కలెక్టర్ కర్నన్‌మాట్లాడుతూ గురు కులాలలో ఏర్పడిన ఖాళీలను నింపే క్రమంలో డిఇవో, కలెక్టర్, అప్రూవల్ లేకుండా ఇవ్వకూడదని, మీరు ఎటువంటి అఫిషియల్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి మీకు సంబంధించిన ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని అధికారులకు తెలిపారు. నకిరెకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ ్య మాట్లాడుతూ చిట్యాల మున్సిపాల్టీ పరిధిలో శివనేనిగూడెంలో ఒక సర్వేనెం. 2 ఎకరాల 30 గుంటలు గవర్నమెంట్ భూమిని ప్రైవేట్ వ్యక్తులు 5 ఎకరాల వెంచర్ ఏర్పాటు చేశారు. దానికి ల్యాండ్ సర్వే చేసే వారిని పిలిపించి సర్వే చేయిస్తే పంచాయితీ పెరిగిందే తప్ప తగ్గలేదన్నారు. మీరు ఎంక్వాయిర్ చేసి ల్యాండ్ పంచాయితీ క్లియర్ చేస్తే డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. లేదంటే సిఎంకు కంప్లైంట్ చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో జడ్‌పిసీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటి సీఈవో కాంతమ్మ, వివిధ శాఖల అధికారులు, జడ్‌పిటిసిలు, ఎంపిపిలు పాల్గొ న్నారు.




## యూరియా స్టాక్‌పై రైతులు ఆందోళన చెందవద్దు

చండూరు,13సెప్టెంబర్,ప్రభాతవార్త:



యూరియా రైతులందరికీ అందుబాటులో ఉందని ఏ ఒక్కరు కూడా ఆంధోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి అన్నారు.ప్రతి రోజు ఆయన తన సిబ్బందితో కలిసి రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణి ని పరిశీలిస్తున్నారు.ఇందులో భాగంగా బుధవారం రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణిని పరిశీలించి,రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ సొ సైటీకి ప్రతి రోజు యూరియా స్టాక్ అలాట్‌మెంట్ చేశారని,వస్తూనే ఉంటుం దని ఏ ఒక్క రైతు ఆంధోళన చెందవద్దని అన్నారు.రైతులు అవసరమ మేరకు కొనుగోలు చేసుకోవాలని ,యూరియా ఎక్కువ వాడటం వల్ల చీడ పీడనం ఎక్కువగా ఆశించి నష్టమే వాటిల్లుతుందని జాగ్రత్తగ 2,3 దఫాలుగా వేసుకోవాలని తెలిపారు. ఎరువులు కేంద్రాల యజమానులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, అదేవిదంగా ఎరువుల స్టాక్ ఎప్పటికప్పుడు పిఓఎస్ మిషన్‌లో అప్‌డేట్ చేయాలని కోరారు.

## అంగన్వాడీ ల వేతనాలు పెంచాలి

...ఏఐటియుసి

చండూరు,13సెప్టెంబర్,ప్రభాతవార్త:

అంగన్వాడీలను రెగ్యులర్ చేయాలని ,కనీస వేతనం 26వేలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య అన్నారు. ఏఐటిసి ,సిఐటియుల ఆధ్వర్యంలో స్థానిక ఎంఆర్‌వో కార్యాలయంముందు 3వరోజు అంగన్వాడీల సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీ చాలని వేతనాలతో భద్రత లేని బతుకులతో పనిచేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. తక్షణం ప్రభుత్వం స్పందించి చర్చలు జరిపి హామిలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో అంగన్వాడీ టీచర్స్‌అండ్ హెల్పర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు , సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్, ఏఐటియుసి మండల అధ్యక్షులు దోటి వెంకన్న, గంట రమేష్, సిహెచ్ ఉఫయ్య, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు గడ్డం నవీన్, అంగన్వాడీ టీచర్లు కేదారి, జగదీశ్వరి, సునీత, శోభ, పార్వతమ్మ,సునీత, విజయ నిర్మల , తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రావణ మాసంలో చివరి వారంలో బోనాల పండుగను వైభవంగా భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. మహిళలు అందంగా అలంకరరించిన బోనం కుండలను నెత్తిన ఎత్తుకుని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా బోనాలను డోలు వాయిద్యాలు, పూనకాలు, ఒగ్గు కళాకారుల విన్యాసాల నడుమ ఊరేగించారు. బీరప్ప కామరాతి, లక్ష్మీదేవమ్మ, మారెమ్మ అమ్మవార్ల ఆలయాలకు మహిళలు తరలివెళ్లారు. ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కంకల శ్యామ్ కురుమ ఊరేగింపులో పాల్గొన్నారు. బీరప్పను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు పండి అందరూ సిరిసంపదలతో విరాజిల్లాలలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకురుమ బండ శ్రీనివాస్, చల్వోజి, ఆకుల కృష్ణ, కురుమ సంఘం జిల్లా కార్యదర్శి కంకల అంజయ్య, యువజన సంఘం సంయుక్త కార్యదర్శి కాసు గణేష్, ఆకుల శ్రీనివాస్, మైల పరమేష్, ఆకుల కిరణ్, నీల నరసింహ, అంజయ్య, లింగస్వామి, శశిధర్, నవీన్, వెంకటేశం, యాదయ్య, మల్లేశం, రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని పిట్టంపల్లి గ్రామ శివారులో ఓ ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 10 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను చిట్యాల పోలీసులు పట్టుకున్నారు. పిట్టంపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో రేషన్ కార్డుదారుల నుండి బియ్యాన్ని కొనుగోలు చేసి ఓ వ్యవసాయ క్షేత్రం వద్ద అక్రమంగా నిల్వ చేస్తున్నారు. బుధవారం పిడిఎస్ బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు ధరావత్ వెంకటేష్, గుగులోతు రూప్‌సింగ్‌లతో పాటు గుగులోతు బుజ్జి, వెంకటేష్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి

నాంపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మండల పరిధిలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కొన్‌రెడ్డి లక్ష్మయ్య అనారోగ్యంతో భాదపడుతూ హైద్రాబాద్‌లోని మహోనీయి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి భాదితుడిని పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## నాంపల్లిని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా చేయాలని రిలే నిరహార దీక్షలు

నాంపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



నాంపల్లిని రెవిన్యూ డివిజన్ కేంద్రంగా చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు రిలే నిరహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నాంపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్ చేయాలని, అన్ని అర్హతలు కలిగిన నాంపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్‌గా తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్య క్షుడు నాంపల్లి చంద్రమౌళి, అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరె సాయిరాం, గాదెపాక వేలాద్రి, ఏదుళ్ల కోటేష్, పొన్నాల మల్లయ్య, మల్లేటి సైదులు, బైరపాక నర్సింహ, మారేపల్లి నరసింహ, కానుగుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లరిబ్బన్లతో టీడీపీ నాయకుల నిరసన కార్యక్రమం

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:** టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా తెలంగాణ టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు అనుముల మండల టీడీపీ అధ్వర్యంలో హాలియాలో బుధవారం గాంధీ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి రాజ్యాంగ విరుద్ధంగా అరెస్ట్ చేసి జైలు పంపడం జగన్ అక్రమాలకు పరాకష్ట అని రాబోయే రోజుల్లో జగన్ ఇంతకు ఇంత మూల్యం చెల్లించాల్సి ందేనన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉడుతూరి నర్సింహారెడ్డి, కొట్టే శ్రీనివాస్‌యాదవ్, మంద తిరుపతయ్య, జమీల్, దాసరి సైదులు, తూంపాటి నాగబాబు, సక్రునాయక్, శ్రీనునాయక్, బుజ్జ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్‌భవ ప్రారంభోత్సవం




**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:** ఆయుష్మాన్ భవ కార్యక్రమ పోర్టల్‌ను వర్చువల్ విధానంలో బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేది వరకు వివిధ రకాల ఆరోగ్యమేళాలను, రక్తదాన శిబిరాలు మరియు గ్రామస్థాయి అందర్ని సమావేశపరిచి న్యూట్రిషన్ కమిటీల ఆధ్వర్యంలో గ్రామంలో ఆరోగ్య పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈకార్యక్రమంలో పోర్టల్ ప్రారంభ కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ ఉదయాదిత్య భవన్‌లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులు అయిన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా.ఏ. కొండల్‌రావు, డిసిహెచ్ఎస్ డా.మాతృ, జిల్లా ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్ డా.రాజకుమారి,జిల్లా క్షయనివారణ అధికారి డా. కె.కళ్యాణ్‌చక్రవర్తి, డిప్యూటి డిఎంహెచ్ఓ డా. ఎల్ వేణుగోపాల్‌రెడ్డి, ప్రోగ్రాం ఆపీసర్లు, వైద్యాధికారులు, వైద్యసిబ్బంది మరియు ఇతర శాఖల వారు పాల్గొన్నారు. ఆయుష్మాన్ భవ పోర్టల్ ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షించేందుకు డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమం నందు ఆర్గాన్ డోనేషన్‌పై అందరితో ప్రయాణం చేయించారు. ఈకార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార నిమిత్తం నిక్షయ్ పోషణ్ యోజన పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేసిన నిక్షయ్ మిత్రలను ఎస్.శేషుకుమార్,యం.మేరి, లయన్స్ క్లబ్ శాలిగౌరారం బుడిగే శ్రీనివాస్,లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ గోలి అమరేందర్‌రెడ్డి మరియు నర్సిరెడ్డిని సన్మానించారు. వీరి ప్రేరణతో మరి కొందరు నిక్షమ్ మిత్రులుగా పౌష్టికాహార కిట్లను పంపిణీచేయుటకు ముందుకు వచ్చినారు. వారిలో డా. మాత్రు, డిసిహెచ్ఎస్, డా.కొండల్‌రావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.అరుందతి, ప్రోగ్రాం ఆఫీసర్ ఎంసిహెచ్ శశిధర్,ఏఓఎన్‌హెచ్ఎం అజీజ్, ఇఇ, టిఎస్ఎంఐడిసి ఉమామహేశ్వరి డిపిఓ, ఎన్‌హెచ్ఎం ఉన్నారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.కొండల్‌రావు మాట్లాడుతూ టిబి భారినపడిన రోగులకు సేవలందించడం కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేసి మరియు మిగతా సిబ్బంది కూడా ఈ విధంగా ముందుకు రావాలని ప్రోత్సహించినారు.



# భోదనా సామాగ్రిని ఉపయోగించాలి

ప్రభాతవార్త, సూర్యాపేట

విద్యా బోధనలో భోదనాభ్యసన సామాగ్రిని ఉపయోగించాలని, విద్యార్థులకు సులభ పద్ధతిలో అర్థమవుతుందని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన భోదనాభ్యసన సామాగ్రి ప్రదర్శనను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. నాణ్యమైన విద్యను అందించాలన్నారు. 21 రకాల భోదనా సామాగ్రిలో 8 ఎంపిక చేసి జిల్లాలోని ఇంగ్లీష్, తెలుగు మీడియం పాఠశాలలకు అందజేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల ద్వారా సృజనాత్మకత, మేధోశక్తి పెరుగుతుందన్నారు. భోదనా సామాగ్రిని తయారు చేసి ఎంపికైన ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. 17వ తేదీన తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయులను సనా ్మనించడంతో పాటు నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సురేష్, డీఈవో అశోక్, ఐసిడిఎస్ పిడి జ్యోతి పద్మ, డిటిడివో శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**మెను సక్రమంగా అమలు చేయాలి:**

వసతి గృహాల్లో మెను సక్రమంగా అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. కలెక్టరేట్‌లో బుధవార ం సంక్షేమ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు గుణాత్మక విద్యాభోదనతో పాటు పూర్తి రక్షణ కల్పించాలన్నారు. హాజరు శాతం పెంచాలని, మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు.



వసతి గృహాల్లో మరుగుదొడ్లు అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. కస్తూరిభా పాఠశాలల్లో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయాలని సూచించారు. వసతి గృహాల్లో సమస్యలు ఉత్పన్నమైతే తన దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖల అధికారులు శంకర్, ఇస్తేర్, శిరీష, దయానందరాణి తదితరులు పాల్గొన్నారు.

**స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డులకు ఎంపిక:**

జిల్లాలో రెండు గ్రామపంచాయితీలు రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డుకు ఎంపికైనట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డులు 2023కు గాను జిల్లాలోని గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామపంచాయితీ, మునగాల మండలం గణపవరం గ్రామపంచాయితీలకు ఈ అవార్డులు దక్కాయన్నారు. ఈ నెల 14న రాష్ట్ర గ్రామీణాభివృద్ది శాఖ ఆధ్వర్యంలో ఆయా గ్రామపంచాయితీల సర్పంచ్‌లు, కార్యదర్శులు, అధికారులు అవార్డులు అందుకోనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన అభివృద్ధి, పరిశుభ్రతతో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డులకు ఈ రెండు గ్రామపంచాయితీలు ఎన్నికైనట్లు కలెక్టర్ తెలిపారు.

# కాజ్‌వేతో అనేక ఇబ్బందులు

- చిన్నపాటి వర్షాలకే వంతెనపై నుండి నీటి వరద
- స్థంభించిన రాకపోకలు, పట్టించుకోని అధికారులు
- విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు అవస్థలు



**వలిగొండ, ప్రభాత వార్త :** కాజ్‌వేలతో ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని సంగెం గ్రామం, భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామాల మధ్య మూసీనదిపై భీమలింగం కత్వ వద్ద గతంలో నిర్మించిన కాజ్‌వేపై హైద్రాబాద్‌లో పరిసర ప్రాంతాలలో చిన్నపాటి వర్షం పడితే కాజ్‌వేపై నీరు ప్రవహించడంతతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. గతంలో మూసీ నది బ్రిడ్జిపై హైలెవెల్ వంతెన నిర్మించాల్సి ఉండగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం కాజ్‌వేలను మాత్రమే నిర్మించారు. దీనికి కారణం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకపోవడమేనని పలు ఆరోపణలు ఉన్నాయి. వర్షం పడినప్పుడెల్లా జిల్లా కేంద్రం భువనగిరికి, మునుగోడు నియోజకవర్గం నుండి చౌటుప్పల్ నుండి రావడానికి దగ్గరలో ఉండే దారి ఇది. వర్షం పడినప్పుడెల్లా విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు. ఉద్యోగులు సైతం విదులకు గైర్హాజరయ్యే దుస్థితి నెలకొంది. అత్యవసర పనుల నిమిత్తం వెళ్ళాలన్నా ఇబ్బందులు పడాల్సి వస్తుందని, కాజ్వే స్థానంలో హై లెవెల్ వంతెన నిర్మించాలని, పరిసర గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని, స్థానిక ప్రజాప్రతినిధులను, అధికారులను కోరుతున్నారు.

## బద్ధం సంజీవరెడ్డి .. కాంగ్రెస్ పార్టీ కన్వీనర్

స్థానిక ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి వెంటనే స్పందించి ప్రస్తుతం ఉన్న కాజ్‌వే ధ్వంసం కావడం జరిగింది. మరమ్మత్తులు చేసి పూర్తి స్థాయి రోడ్డు నిర్మించి రాకపోకలు కొనసాగించాలి. మూసీ బ్రిడ్జిపై హై లెవెల్ వంతెన నిర్మాణం చేపట్టాలి. లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో అడ్డుకుంటామని అన్నారు.

# వాసాలమర్రి గ్రామ పునర్నిర్మాణ పనులపై అధికారులతో సమీక్ష సమావేశం



**తుర్కపల్లి ప్రభాతవార్త :**తుర్కపల్లి మండలం ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన వాసాలమర్రి గ్రామ పునర్నిర్మాణ పనులపై అధికారులతో జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి బుధవారం సమీక్ష సమావేశాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాసాలమర్రి గ్రామ పునర్నిర్మాణ పనులు చేపట్టుటకు లేఅవుట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పునర్నిర్మాణంలో భాగంగా 481 ఇండ్లను నిర్మించుటకు లేఅవుట్‌ను తయారు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 103 పక్కా ఇండ్లు ఉన్నాయని, 327 పెంకుటిండ్లు, కచ్చా ఇండ్లు ఉన్న కుటుంబాలను వారు నివసించుటకు వారికి సంబంధించిన వేరేచోట నివాసం ఉండే వారికి, వివరాలను పంచాయతీ కార్యదర్శులు సర్వే నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలో 327 ఇండ్లను సర్వే నిర్వహించగా అందులో గవర్నమెంట్ వారు తాత్కాలిక గృహాలను అలాట్మెంట్ చేసిన ఇండ్లలో 198 మంది ఉంటామని, ఇతర గ్రామాల్లో అద్దెకు ఉండడానికి 52 మంది అంగీకారం తెలిపినట్లు, మాకు ఎలాంటి గృహాలు అవసరం లేదని 47 మంది తెలిపినట్లు, ఎలాంటి డిసైడ్ చేయని వాళ్ళు 19 మంది, గ్రామంలో అందుబాటులో లేని వారు 11 మంది ఉన్నారని తెలిపారు. అనంతరం గ్రామంలోని 75 మందికి దళిత బంధు యూనిట్లను పంపిణీ చేసినట్లు, అట్టి వివరాలను ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్‌ను అడిగి తెలుసుకున్నారు. దళిత బంధు యూనిట్లతో వారి ప్రగతి వివరాలను పరిశీలించారు. వారం రోజుల్లో పెంకుటీలును, కచ్చా ఇళ్లను తొలగించడానికి టెండర్లను పిలవడానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, పంచాయతీ రాజు ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఈ.శంకర్‌య్య, మిషన్ భగీరధ ఈఈ కరుణాకరన్, విద్యుత్ శాఖ డీఈ మల్లికార్జున్, డిఎల్‌పిఓ యాదగిరి, తహసిల్దార్ దేశా నాయక్, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ బిక్షపతి, మిషన్ భగీరధ ఏఈ సాయి, పంచాయతీ రాజ్ ఏఈ తులసీ కృష్ణ, ఆర్ఐ జహంగీర్, వార్డు సభ్యులు బొల్లారం రవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రీశుని హుండీ ఆదాయం రూ.1,56,14,281లు

## వివరాలు వెల్లడించిన దేవస్థానం ఈవో గీతారెడ్డి



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి హుండీ ఆదాయ కార్యక్రమాన్ని బుధవారం కొండ కింద గల సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణలో దేవస్థాన అధికారులు సిబ్బంది లెక్కించారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి మాట్లాడుతూ .. 20 రోజుల తరువాత శ్రీస్వామి వారి హుండీ ఆదాయం లెక్కించగా మొత్తం రూ.1,56,14,281లు సమకూరిందని వెల్లడించారు. వీటిలో మిశ్రమ బంగారం 250ల గ్రాములు, మిశ్రమ వెండి 6 కేజీలు, అమెరికా డాలర్‌లు 888, యూఏఈ థిరామ్స్ 130, ఆస్ట్రేలియా డాలర్స్ 35, కెనడా డాలర్స్ 10, కతార్ 5, మలేషియా 23, ఇంగ్లాండ్ 50, నేపాల్ 210, ఒమన్ 1/2, న్యూజిల్యాండ్ 10, స్వీడర్ 20, కెన్యా 150, సౌదీ అరేబియా 22, యువన్ 260లు వచ్చినట్లు వివరించారు.

